
VELTHURU TELUGU DAILAY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
గురువారం 09.04.2026
సంపుటి: 07 సంచిక: 300
పేజీలు: 12 వెల: రూ. 5/
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH
Velthuru Newspaper



ప్రపంచానికి శాంతి అత్యవసరం, యుద్ధం కాదు

పి.ప్రసన్నకుమార్ శర్మ టిపిసిసి ప్రధాన కార్యదర్శి

3



3

## సర్దార్ పాపన్న విగ్రహ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



## ఘనతెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలి

3

సీఎంను కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘన హైకమిషనర్



## వచ్చే రెండు నెలలు కీలకం

2

తాగునీటి సరఫరాలో అంతరాయం ఉండొద్దు

పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష

## బీజేపీ పార్టీ నిధుల దుర్వినియోగం జరిగింది


2

నిజాన్ని వెలికితీసినందుకు అభయ్ పాటిల్ జీ కి ధన్యవాదాలు.

కేంద్ర పార్టీ నిధులపై విచారణ జరగాలి

అమిత్ షా కు లేఖ రాస్తా

బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజా సింగ్





# ఫలించిన పాకిస్తాన్ మధ్యవర్తిత్వం

వెనక్కితగ్గిన అమెరికా, ఇస్రాయిల్

హోర్ముజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకల రాకపోకలకు ఇరాన్ అనుమతి

రెండు వారాల పాటు ఇరుపక్షాలు దాడుల విరమణ

వెలుతురు, ఏప్రిల్ 7 :

అమెరికా మరియు ఇరాన్‌ల మధ్య మంగళవారం సాయంత్రం చివరి నిమిషంలో యుద్ధ విరమణ ఒప్పందం కుదిరింది. హోర్ముజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతించకపోతే, ఇరాన్ "మొత్తం నాగరికతను" తుడిచిపెట్టేస్తానని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన కొద్ది గంటలకే ఈ పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ ఒప్పందాన్ని ట్రంప్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఇరాన్ తన డిమాండ్లకు లొంగిపోవాలని ట్రంప్ విధించిన రాత్రి 8 గంటల (ఈస్టర్న్ టైమ్) గడువు కంటే ముందే, వెనక్కి తగ్గాలని పాకిస్థాన్ ఆయనను కోరింది. రెండు వారాల పాటు ఇరుపక్షాలు కాల్పుల విరమణ పాటించాలని, ఈ సమయంలో చమురు, గ్యాస్ మరియు ఇతర నౌకలను సురక్షితంగా వెళ్లనివ్వాలని పాకిస్థాన్ ప్రతిపాదించింది. దేశవ్యాప్తంగా రూ.22,495 కోట్లు, 2024లో రూ.22,845 కోట్ల మేర సైబర్ మోసాలు జరిగినట్లు అంచనా.క్షణ లేదు అని చెప్పడానికి కాగ్ రిపోర్టు నిదర్శనం. బడ్జెట్లలో చెప్పేది ఒకటి, ఆచరణలో

..మిగతా 2లో

# ఖర్చుగా కాదు భాగస్వామ్యంగా చూడండి

ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి

## అవసరమైన సహకారం మేం అందిస్తాం

కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

సామాజికాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన

..మిగతా 2లో

## రైతుల దీక్షకు సంఘీభావం పేరిట రాజకీయమా...?

2



- భూసేకరణపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే 'రాజకీయ యాత్ర'లు
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్నదే ప్రధాన అజెండా
- వికారాబాద్ జిల్లా అభివృద్ధి చూసి ఓర్వలేకే మొసలి కన్నీరు
- బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారంపై ఓ ప్రకటనలో మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

# జనగణన నమోదు చాలా సులువు

https://se.census.gov.in ను సందర్శించండి

తొలి దశలో మీ ఇల్లు, సౌకర్యాల వివరాలను పూర్తి చేయండి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి జనగణన నమోదును వివరించిన కేంద్ర జనగణన అధికారులు

డిజిటల్ విధానంలో ఇల్లు, సౌకర్యాల వివరాలను నమోదు చేసిన కేంద్ర మంత్రి



## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

దిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం

కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం

ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది

3





## కేసీఆర్, కేటీఆర్, హరీష్ అసత్యాలు ఆపకుంటే ఖబడ్దార్

నా తప్పులను నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

బిఆర్ఎస్ నేతల అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తున్నారా?

నాదర్ గుల్ భూములపై కర్త కర్మ క్రియ బిఆర్ఎస్ ప్రభుత్వమే

2014లో ప్రారంభమైన వారి దోపిడీ 2023 వరకూ సాగింది

ఆ భూమిపై మేమే కోర్టుకు వెళ్లి కొట్లాడుతున్నాం

హరీష్‌రావు (అబద్దాల రావు) కేటీఆర్ (డ్రామారావు), కేసీఆర్ (శకుని మామ) పూర్తి అవినీతిపరులు

అధికారంలోకి రాకముందు వారి ఆస్తులు ఎంత? ఇప్పుడు వారి ఆస్తులు ఎంత?

అది గుమస్తా తెలంగాణ పేపర్, దాని ఆత్మ శకుని మామ

కల్వకుంట్ల కుటుంబ అవినీతికి ఆహోమ్ ఈహోమ్ అనే మైహోమ్ అండగా ఉంది

3




## దేశ ప్రథమ రక్షణ శ్రేణి బీఎస్ఎఫ్

కాశ్మీర్ శాంతి, స్థిరత్వం లో సైనికుల వీరోచిత కృషి

ప్రముఖ పర్యాటక కేంద్రంగా బారాముల్లా

మౌలిక సదుపాయాలు, అభివృద్ధి గణనీయం

బీఎస్ఎఫ్ సంక్షేమం, భద్రతే మా ప్రాధాన్యత

ఆధునిక నివాస సముదాయ నిర్మాణం

2

## వారెవా... వాణి ప్రసాద్ మేడం!

- టూరిజం, యువజన, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ దూకుడు
- బాధ్యతలు తీసుకున్న వెంటనే ఫీల్డ్ విజిట్
- శాఖపరంగా పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

3



# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

- దిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
- కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ప్రజాతంత్ర, ఏప్రిల్ 8: దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దిల్లీకి గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు బుధవారం చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతుందని ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోటా జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని, కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి మోదీ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.తెలుగు జాతీయ వార్తలు, ప్రత్యేక కథనాలు, ట్రెండింగ్ వీడియోలు కోసం Prajatantra వెబ్‌సైట్ ను సందర్శించండి. తాజా అప్‌డేట్స్ కోసం మా X (Twitter), Facebook, WhatsApp ఛానల్ ను ఫాలో కండి.. అలాగే మా ప్రజాతంత్ర, యూట్యూబ్ చానల్ ను సబ్ స్క్రైబ్ చేసుకోండి.. మీ అభిప్రాయాన్ని కామెంట్ రూపంలో పంచుకోండి. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో షేర్ చేయడం మర్చిపోవద్దు.

## ఫలించిన పాకిస్తాన్ మధ్యవర్తిత్వం

(మొదటి పేజీ తరువాయి)

సైనిక చర్యల నిలుపుదల:ఒప్పందం ప్రకటించిన వెంటనే, ఇరాన్‌పై అమెరికా దాడులను నిలిపివేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాట్లాడుతూ, తాము కూడా "రక్షణ చర్యలను" నిలిపివేస్తున్నామని, రెండు వారాల పాటు జలసంధిలో సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**ఇజ్రాయెల్ మద్దతు: ఇజ్రాయెల్ కూడా ఈ యుద్ధ విరమణకు అంగీకరించిందని, రెండు వారాల పాటు దాడులను నిలిపివేస్తుందని వైట్ హౌస్ వెల్లడించింది.

**దౌత్య విజయం: చైనా జోక్యం మరియు పాకిస్థాన్ దౌత్య ప్రయత్నాల వల్ల ఇరాన్ ఈ ప్రతిపాదనకు అంగీకరించింది. ఇరాన్ జాతీయ భద్రతా మండలి దీనిని తమ విజయంగా అభివర్ణించింది.

**నేపథ్యం:**

ఈ యుద్ధం ఫిబ్రవరి చివరలో అమెరికా మరియు ఇజ్రాయెల్ ఇరాన్‌పై భారీ సైనిక దాడులు చేయడంతో ప్రారంభమైంది. ఒకానొక దశలో, ఇరాన్ విద్యుత్ కేంద్రాలు మరియు వంతెనలపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించడంతో చర్చలు నిలిచిపోయాయి. "ఈ రాత్రి ఒక మొత్తం నాగరికత అంతమైపోతుంది, అది మళ్ళీ ఎప్పటికీ తిరిగి రాదు," అని ట్రంప్ అంతకుముందు హెచ్చరించారు. అయితే ఏదో ఒక "అద్భుతం" జరుగుతుందని ఆశిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

మంగళవారం రాత్రి పాకిస్థాన్ ప్రధాన మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ఈ కొత్త ఒప్పందం ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మిత్రపక్షమైన హిజ్బుల్లా మధ్య లెబనాన్‌లో జరుగుతున్న పోరాటానికి కూడా వర్తిస్తుంది.

## వారెవా... వాణి ప్రసాద్ మేడం!

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్, యువజన అభివృద్ధి, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ తనదైన దూకుడుతో డిపార్టుమెంటులో వారెవా అనిపించుకుంటున్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన వాణి ప్రసాద్... స్పెషల్ సీఎస్‌గా టూరిజం డిపార్టుమెంటు బాధ్యతలు తీసుకున్న వెంటనే ఫీల్డ్ విజిట్ చేయడం సర్వత్రా సంభ్రమాశ్చర్యం వ్యక్తం అవుతుంది. ఆయా శాఖల పరంగా పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఆమె వేగంగా కృషి చేస్తున్నారు. తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమి, ఇతర అధికారులతో కలిసి ఇటీవల వాణి ప్రసాద్, హైదరాబాద్ నెక్లెస్ రోడ్ కి సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణం, సంజీవయ్య పార్కులోని మ్యూజికల్ ఫౌంటెన్‌ను సమగ్రంగా పరిశీలించారు. కాగా, వాణి ప్రసాద్ ఆకస్మిక పర్యటనతో... స్థానిక అధికారులు సైతం అప్రమత్తం అయ్యారు. ప్రస్తుతం పూర్తయినప్పటికీ వినియోగంలో లేని వాటి వివరాలు వాణి ప్రసాద్ సమగ్రంగా తెలుసుకున్నారు. దాంతోపాటు, పరిమితంగా ఉపయోగిస్తున్న పర్యాటక మౌలిక వసతులను సమర్థవంతంగా వినియోగంలోకి తీసుకురావడంపై స్థానిక సిబ్బంది నుంచి వివరాలు అడిగారు. వాటి పూర్తి స్థాయి కార్యకలాపాలను ప్రారంభించడం ప్రధాన లక్ష్యంగా ముందుక వెళుతున్నట్టు ఈ సందర్భంగా ఆమె స్పష్టంగా చేశారు. దాంతోపాటు, అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద గల పరిసర ప్రాంతాల అభివృద్ధి స్థితిని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ప్రాంగణంలో ప్రతిపాదించిన లాన్ ప్రాంతాలను సమగ్ర ప్రణాళికతో, ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తద్వారా సందర్శకులకు మెరుగైన అనుభవాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. అదనంగా, ఈ విస్తీర్ణాలను పర్యాటక కార్యకలాపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాల కోసం వినియోగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అటు తర్వాత, సంజీవయ్య పార్క్‌లో మ్యూజికల్ ఫౌంటెన్ ప్రాజెక్టును పరిశీలించి సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో పూర్తయిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదని గమనించారు. ఈ ఆలస్యంపై ఆందోళన వ్యక్తం చేసిన వాణి ప్రసాద్, మ్యూజికల్ ఫౌంటెన్‌ను తక్షణమే కార్యాచరణలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పూర్తయిన అన్ని పర్యాటక మౌలిక వసతులను ఆలస్యం చేయకుండా ప్రజలకు అందుబాటులోకి తేవడం అత్యంత అవసరమని స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన పెట్టుబడుల ప్రయోజనాలు ప్రజలు, పర్యాటకులకు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె నొక్కి చెప్పారు. సమయపాలన, సరైన నిర్వహణ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆమె సూచించారు.

# వచ్చే రెండు నెలలు కీలకం

- తాగునీటి సరఫరాలో అంతరాయం ఉండొద్దు
- 'ఉపాధి' పనుల బకాయిలను కేంద్రం విడుదల చేయాలి
- పెసా చట్టం అమలుకు త్వరలో శిక్షణ
- పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష



హైదరాబాద్, ప్రజాతంత్ర, ఏప్రిల్ 8: వేసవి నేపథ్యంలో వచ్చే రెండుమూడు నెలలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా అవసరానికి తగ్గట్టుగా వినియోగించేలా అవగాహన పెంచాలని సూచించారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం, ఏజెన్సీల్లో పెసా చట్టం అమలు అంశాలపై బుధవారం ఆమె సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి నీటి కేటాయింపులు కొనసాగుతున్నందున ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు లేవని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సింగూర్, శ్రీశైలం వంటి జలాశయాల్లో తాగునీటి నిల్వలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నీటి సరఫరా పరిస్థితిపై రోజూ నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా సోర్స్ పాయింట్లలో కొరత తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలు, సరఫరా లోపాలను త్వరితగతిన సరిదిద్దాలని సూచించారు. 1916 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించాలని, ప్రజల్లో ఈ సేవపై మరింత అవగాహన కల్పించాలని అన్నారు. నీటి మౌలిక వసతులపై సమగ్ర డేటాను సేకరించి, భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడే విధంగా రికార్డులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. చేతి పంపులు, మోటార్లు, పైప్‌లైన్‌ల మరమ్మతులు చేపట్టడం, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకంపై మంత్రి సమీక్షిస్తూ అటవీ, దూర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు నమోదు కష్టంగా మారిందన్నారు. ఈ నిబంధనలను సడలించాల్సిందిగా కేంద్రానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. మూడు నెలలుగా వేతనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉపాధి కల్పనలో దేశంలో రెండో స్థానంలో ఉండటం గర్వకారణమని, రోజుకు మూడు లక్షల మందికిపైగా ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. పని దినాలను పెంచేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

**పెసా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలుపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. పెసా పరిధిలో ఉన్న 1,289 గ్రామ పంచాయతీలలో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను రక్షించడంలో ఈ చట్టం కీలకమని, ఇసుక, అటవీ వనరుల వినియోగంపై నిర్ణయాధికారం గ్రామ సభలకే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పెంచాలని, జిల్లా కోఆర్డినేటర్లు, గ్రామ సభ మొబిలైజర్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలు లో సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి 15 రోజులకొకసారి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలుగు జాతీయ వార్తలు, ప్రత్యేక కథనాలు, ట్రెండింగ్ వీడియోలు కోసం Prajatantra వెబ్‌సైట్ ను సందర్శించండి. తాజా అప్‌డేట్స్ కోసం మా X (Twitter), Facebook, WhatsApp ఛానల్ ను ఫాలో కండి.. అలాగే మా ప్రజాతంత్ర, యూట్యూబ్ చానల్ ను సబ్ స్క్రైబ్ చేసుకోండి.. మీ అభిప్రాయాన్ని కామెంట్ రూపంలో పంచుకోండి. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో షేర్ చేయడం మర్చిపోవద్దు.

# దేశ ప్రథమ రక్షణ శ్రేణి బీఎస్ఎఫ్

జమ్మూ కాశ్మీర్ వెలుతురు ఏప్రిల్ 08:



సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) భారతదేశపు ప్రథమ రక్షణ శ్రేణిగా పనిచేస్తూ, దేశ సరిహద్దులను ఇరవైనాలుగు గంటలూ కంటికి రెప్పలా కాపాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. సరిహద్దుల వెంబడి బలమైన కవచంలా నిలిచే బీఎస్ఎఫ్ సిబ్బంది యొక్క అచంచలమైన ఉనికి వలనే, పర్యాటకం పెరుగుతూ, మౌలిక సదుపాయాలు క్రమంగా మెరుగుపడుతున్నాయని, కాశ్మీర్ శాంతి , ప్రగతి కొత్త దశకు సాక్ష్యమిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. తన జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా బుధవారం బారాముల్లాకు చేరుకుని, కొత్తగా నిర్మించిన రెండు బీఎస్ఎఫ్ బ్యారక్‌లను ప్రారంభించారు. బీఎస్ఎఫ్ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించిన అనంతరం సైనికుల కోసం నిర్మించిన కొత్త గృహ సముదాయాలను దేశానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమానికి ఐజీ అశోక్ యాదవ్, డీఐజీ ధీరేంద్ర సింగ్ సింధుతో పాటు ఇతర అధికారులు, సీనియర్ బీఎస్ఎఫ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బారాముల్లా తొలితరం బీఎస్ఎఫ్ సెక్టార్లలో ఒకటని, ఇక్కడి బెటాలియన్లు కీలకమైన పాత్ర పోషిస్తూ విశిష్టమైన ఖ్యాతిని సంపాదించాయని పేర్కొన్నారు. ఉరిలోని సున్నితమైన నియంత్రణ రేఖ (LoC) వద్ద కాపలా కాయడం నుండి, నౌగామ్‌లోని శంషాబాది , కాఫిర్ ఖాన్ పర్వత శ్రేణుల కఠినమైన భూభాగాలలో గస్తీ నిర్వహించడం వరకు, తరచుగా 2025 అడుగుల మంచులో ప్రయాణిస్తూ, అత్యంత సవాలుతో కూడిన పరిస్థితులలో పనిచేసే BSF సిబ్బంది అసాధారణమైన సేవ , సాహసాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాశ్మీర్ శాంతి , అభివృద్ధితో కూడిన ఒక కొత్త దశలోకి అడుగుపెట్టింది. పర్యాటకం పెరుగుతోంది. మౌలిక సదుపాయాలు నిరంతరం విస్తరిస్తున్నాయి. BSF సిబ్బందితో సహా ధైర్యవంతులైన సైనికులు దేశ భద్రతను నిర్ధారిస్తూ, సరిహద్దులలో ఒక రక్షణ కవచంలా కాపలా కాయడం వలనే ఈ పరివర్తన సాధ్యమైందని కొనియాడారు. మన సైనికుల క్రమశిక్షణ, ధైర్యం , దేశభక్తికి సాటిలేదు. వారి అచంచలమైన అంకితభావం యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. బలమైన, సురక్షితమైన, వికసిత్ భారత్ నిర్మాణానికి నిరంతరం కలిసికట్టుగా పనిచేయడం అత్యవసరం

## ఘనతెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలి

**సీఎంను కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘన హైకమిషనర్**

హైదరాబాద్, ప్రజాతంత్ర, ఏప్రిల్ 8: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని రిపబ్లిక్ ఆఫ్ ఘన హైకమిషనర్ క్వాసి ఒబిరిడాన్సో బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైకమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చిన ఆయన ఘన తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్యం, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని హైకమిషనర్ డాన్సో కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలుగు జాతీయ వార్తలు, ప్రత్యేక కథనాలు, ట్రెండింగ్ వీడియోలు కోసం Prajatantra వెబ్‌సైట్ ను సందర్శించండి. తాజా అప్‌డేట్స్ కోసం మా X (Twitter), Facebook, WhatsApp ఛానల్ ను ఫాలో కండి.. అలాగే మా ప్రజాతంత్ర, యూట్యూబ్ చానల్ ను సబ్ స్క్రైబ్ చేసుకోండి.. మీ అభిప్రాయాన్ని కామెంట్ రూపంలో పంచుకోండి. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో షేర్ చేయడం మర్చిపోవద్దు.

# రైతుల దీక్షకు సంఘీభావం పేరిట రాజకీయమా...?

- భూసేకరణపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే 'రాజకీయ యాత్ర'లు
- రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్నదే ప్రధాన అజెండా
- వికారాబాద్ జిల్లా అభివృద్ధి చూసి ఓర్వలేకే మొసలి కన్నీరు
- బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారంపై ఓ ప్రకటనలో మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:



రైతుల దీక్షకు సంఘీభావం పేరిట పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ నేతలకు తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హితవు పలికారు. వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న భూసేకరణపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు, పనిగట్టుకుని ప్రభుత్వంపై బురద చల్లేందుకే 'రాజకీయ యాత్ర'లు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల టీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ పాలనలో తీవ్ర వెనుకబాటుకు గురైన వికారాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోంటే ఓర్వలేకే మొసలి కన్నీరు కారుస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో విమర్శించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు మేం అహర్నిశలు కృషి చేస్తోంటే, చూసి తట్టుకోలేకే మాపై బురద చల్లుతున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడులు రాకుండా... మన యువతకు ఉపాధి దక్కకుండా అసత్యాలను వండి వార్చుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. 'కొత్త పరిశ్రమల ఏర్పాటుకు భూములు అవసరం. ఇప్పటికే ఆపరేషన్ లో ఉన్న చందనవెల్లి, సీతారాంపూర్ తదితర ఇండస్ట్రియల్ పార్కుల్లో కొత్త యూనిట్లకు కేటాయించేందుకు భూములు అందుబాటులో లేవు. కొన్ని చోట్ల ఉన్నా... న్యాయపరమైన వివాదాలు, యాక్సెస్ రోడ్డు అందుబాటులో లేదు. ఇలాంటి తరుణంలోనే కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించాం' అని వివరించారు. 'పారిశ్రామికాభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో అన్ని రంగాల్లో వెనుకబడిన వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్, పరిగి తదితర ప్రాంతాలను ఎంపిక చేశాం. కొడంగల్, కోస్గి, దోమ, పరిగి తదితర ప్రాంతాల కనెక్టివిటీని పెంచేందుకు... మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు రేడియల్ రోడ్డు, ఆర్ఆర్ఆర్ ను ప్రతిపాదించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అవసరమైన మేరకు మాత్రమే భూసేకరణ చేయబోతున్నాం. అదీ కూడా నిబంధనల ప్రకారమే. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం డీపీఆర్ ను తయారు చేసి, ప్రభుత్వం నుంచి 10ఏ జీవో తీసుకున్న తర్వాతే పరిగి మండల పరిధిలోని రాపోల్, కాడ్లాపూర్ లో భూసేకరణకు నోటిఫికేషన్ ను జారీ చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్ ను టీజీఐఐసీ కోరింది' అని స్పష్టం చేశారు. 'భూముల్ని కోల్పోయిన వారికిచ్చే నష్ట పరిహారం విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. సత్యదూరం. చట్ట ప్రకారం నష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ బెనిఫిట్ కింద ఇళ్ల స్థలాల్ని అందజేస్తున్నాం' అని వివరించారు. 'ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వికారాబాద్ ప్రాంత రూపురేఖల్ని మార్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇక్కడికి పరిశ్రమలొస్తే మీ బిడ్డలకు ఉద్యోగాలొస్తాయి. వలసలు ఆగిపోతాయి. అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూరుతాయి. మీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడమే అజెండాగా సాగుతున్న బీఆర్ఎస్ కుట్రలో భాగస్వామ్యం కావొద్దు' అని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని, వారి త్యాగాన్ని ప్రభుత్వం తప్పకుండా గుర్తిస్తుందని సహకరించాలని కోరారు.

# ఖర్చుగా కాదు భాగస్వామ్యంగా చూడండి

ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం తో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని,వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని,వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, నాదం ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న విగ్రహ పనులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

ట్యాంక్ బండ్ పై తెలంగాణ అమరవీరుల దీపం పక్కన నూతనంగా నిర్మిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ పనుల పురోగతి పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ..విగ్రహ నిర్మాణ పనులు, ల్యాండ్ స్కేపింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని హెచ్ఎండీఏ అధికారులకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ పనుల తో పాటు పరిసరాల్లో చేయాల్సిన బ్యూటిఫికేషన్, తదితర అంశాలపై హెచ్ఎండీఏ అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

# జనగణన నమోదు చాలా సులువు

న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 08:

జనగణన అధికారుల ప్రమేయం లేకుండానే ఇంట్లో నుండే డిజిటల్ విధానంలో సొంతంగా ప్రతి ఒక్కరూ జనగణన వివరాలను నమోదు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈనెలలో ప్రారంభమైన జనగణనలో భాగంగా తొలి దశలో హౌజ్ లిస్టింగ్ (ఇంటి వివరాలు), హౌజింగ్ సెన్సెస్ (ఇంట్లోని సౌకర్యాల) వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అందు కోసం https://se.census.gov.in వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు. బుధవారం రోజున జాతీయ రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణాంకాల కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్, జాయింట్ డైరెక్టర్ దీరజ్ జైన్ తోపాటు ఆ విభాగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి విచ్చేశారు. జనగణనలో భాగంగా తొలిదశలో చేపడుతున్న హౌజ్ లిస్ట్, హౌజింగ్ సెన్సెస్ వివరాలను వివరించారు. తొలిదశలో లోకేషన్ డిటైల్స్, ఒక కుటుంబం ఉండే ఇల్లు, ఆఫీస్, సౌకర్యాల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లోనుండే స్వీయ ఎన్యుమరేషన్ ను నమోదు చేసుకునేందుకు వెబ్ సైట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ డిజిటల్ విధానంలో సొంతంగా తన ఇల్లు, ఇంట్లోని సౌకర్యాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. తద్వారా భారత అభివృద్ధిని మరింత వేగవంతం చేసి, వికసిత భారత్ లక్ష్య సాధనకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో ఈ మహత్తర జాతీయ కార్యక్రమాన్ని కాగితాలతో పనిలేకుండా డిజిటల్ సాధనాలతో నిర్వహించడం, పౌరులకు స్వీయఎన్యూమరేషన్ అవకాశాన్ని కల్పించడం ద్వారా జనగణన దిగ్విజయవంతం అవుతుందని అన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు స్వీయఎన్యూమరేషన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను సమర్పించేందుకు ముందుకు వస్తుండటం సంతోషదాయకమని చెప్పారు. ప్రతి ఒక్కరూ అధికారిక పోర్టల్ https://se.census.gov.in ను సందర్శించి స్వీయఎన్యూమరేషన్ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

# బీజేపీ పార్టీ నిధుల దుర్వినియోగం జరిగింది

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:



బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజా సింగ్ రాష్ట్ర బిజెపి నాయకత్వం పై మరోసారి సంచల వ్యాఖ్యలు చేశారు. కేంద్ర పార్టీ తెలంగాణకు ఎంతో ఆర్థిక సహాయం అందిస్తోంది. కానీ ఇక్కడి నాయకులు ఆ డబ్బునంతా దుర్వినియోగం చేస్తున్నారు.నేను 2014 నుండి 2018 వరకు, 2018 నుండి 23 వరకు అమిత్ షా జీని అభ్యర్థించాను. మూడు అసెంబ్లీ ఎన్నికలకు ఢిల్లీ నుంచి ఎన్ని నిధులు వచ్చాయి, ఏ అభ్యర్థికి ఎంత ఇచ్చారు? దీనిపై సరైన విచారణ జరిగితే, పార్టీ పెద్ద నాయకులు ఇళ్లలోనే కూర్చోవాల్సి వస్తుంది అని వ్యాఖ్యానించారు. నేను వ్యక్తిగతంగా ఇంకొక్కసారి అమిత్ షా గారికి ఒక లేఖ రాస్తాను అని వెల్లడించారు. 2024 గాని 2018 గాని 2023 గాని అసెంబ్లీ ఎన్నికల్లో ఏ అభ్యర్థికి ఎంత డబ్బు ఇచ్చారనే విషయంపై అమిత్ షా సరిగ్గా విచారణ జరిపితే, ఎంతో మంది ప్రముఖ నాయకులు తుడిచిపెట్టుకుపోతారు. తెలంగాణలో బీజేపీ పలుకుబడి పెరుగుతుంది, మన పార్టీ వర్ధిల్లుతుంది. అని కేంద్ర నాయకత్వానికి సూచించారు. అభయ్ పాటిల్ జీ, నిజాన్ని వెలికితీసినందుకు మీకు ధన్యవాదాలు. ఇక్కడ నిజాన్ని గ్రహించినప్పుడే తెలంగాణపై ఉన్న పాత భారం తొలగిపోతుంది. అప్పుడే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వర్ధిల్లుతుంది. రాబోయే కాలంలో బీజేపీ తప్పకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.అని అభిప్రాయపడ్డారు. తెలంగాణకి ఎంతోమంది పెద్దపెద్దోలు ఢిల్లీ నుంచి ఇంచార్జ్ గా వచ్చినారు. కానీ ఇక్కడ ఉన్న పెద్ద నాయకులకి భయపడి కరెక్ట్ రిపోర్టు కేంద్ర నాయకత్వానికి కి ఇయ్యలేదు అని పేర్కొన్నారు.

పార్టీలో మీరు భయపడకండి వచ్చే ఎన్నికల్లో బిజెపి గవర్నమెంట్ రావాలంటే, బిజెపిని అమ్మే వాళ్ళు ,కేంద్ర పార్టీ డబ్బులు తినేవాళ్ల గురించి అధిష్టానానికి కరెక్ట్ రిపోర్టు పంపించండి అని కోరారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీష్ అసత్యాలు ఆపకుంటే ఖబడ్దార్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:-

ఇటీవలి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, పలువురు మంత్రులపైనా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్‌లో హరీష్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న పలు ఆరోపణలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు శ్రీమతి సీతక్క, పొన్నంప్రభాకర్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, సామెల్ , బి.లక్ష్మారెడ్డి, శ్రీ గణేష్, రాంమోహన్ రెడ్డి తదితరులతో కలిసి తనదైన శైలిలో బిఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు.

శకుని మామ కేసీర్ డైరెక్షన్‌లో అబద్దాల హరీష్‌రావు, డ్రామారావు కేటీఆర్ లు మా ప్రభుత్వం, మా మంత్రులపై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని కొల్లగొట్టి, ఒంటి నిండా అవినీతి బురద పూసుకున్న అబద్ధాల రావు, డ్రామా రావు, శకుని మామలు.. ఇప్పుడు ఆ బురదను ప్రజా ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారని రె మంత్రి ధ్వజమెత్తారు. నాదర్గుల్, వట్టినాగులపల్లి మరియు కొత్వాల్‌గూడ అంశాలపై మంత్రి ఆధారాలతో సహా ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు

మంత్రి పొంగులేటి మాటల్లో "నాదురుగుల్ లో సర్వే నెంబర్ 613 నాదురుగుల్ గ్రామంలో, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా. ఇందులో ఉన్న 373 ఎకరాల 13 గుంటలు. ఇది ప్రైవేటు భూమిగా, కొన్ని సందర్భాల్లో 2004 నుంచి గవర్నమెంట్ భూమిగా, రకరకాలుగా అనేక కోర్టుల్లో దీన్ని కొట్లాడటం జరిగింది. ఒకసారి ప్రైవేటు పార్టీ గెలవడం, ఒకసారి ప్రభుత్వం గెలవడం, హైకోర్టులకు పోవడం, పోలీసు సపోర్ట్ కోర్ట్ డైరెక్షన్ తెచ్చుకోవడం ఆ నాటి ప్రభుత్వంలో కొన్నిజరిగాయి. దీంట్లో గమనించాల్సిన విషయం ఉంది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం యునైటెడ్ ల్యాండ్ మార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ఫా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఒమెగా డెవలప్మెంట్స్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మూడు సంస్థలకు 192014 నాడు మీ ప్రభుత్వంలోనే నాదురుగుల్ గ్రామనం613 సర్వే నెంబర్లో రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఆ రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను 2016 సెప్టెంబర్ 24 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో కాదా? 2014లో కానీ, 2016లో కానీ ప్రభుత్వం ఎవరున్నారు? అధికారంలో ఎవరున్నారండి అబద్దాల రావు గారు? ఇందాక చెప్పిన మూడు కంపెనీలకు ఫైల్ నెంబర్ బి/1351/2/202111, 20212, 20213, 20113 వీళ్లకు మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో అవునా కాదా? ప్రతిదీ వివరాలతో కూడిన డాక్యుమెంట్ ఇస్తాను. ఇది మీ ప్రభుత్వంలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ జరిగితే ప్రస్తుత ప్రభుత్వానికి ఏమిటి సంబంధం? అంతేకాదు ఈ డ్రామాల రావు , ఈ అబద్ధాల రావు గారు ఎంత పచ్చి అబద్ధాలు ఆడుతున్నారో చెబుతా. 10022021 గూగుల్ మ్యాప్.. చూడండి. ఇక్కడ అప్పటికీ ఏమి ఏర్పాటు చేయలేదు. ఏ రేకులు పెట్టలేదు. ఏ రోజు వేయలేదు. అదే విధంగా 05122021 ఈ గూగుల్ మ్యాప్ లో కలర్ తో కొన్ని ప్రాంతాల్లో మొదలుపెట్టాడు. రేకులు కట్టడం, రోడ్లు వేయడం మొదలుపెట్టాడు. 5122021 నేను చూపించే ప్రతిదీ మీకు గూగుల్ లో కనిపిస్తుంది. నేనేమి మానిప్యులేట్ చేసేది కాదు. నా ప్రభుత్వం, నా అధికారులు తయారు చేసిచ్చింది కాదు. అదే విధంగా 512022 రేకులు, రోడ్లు వేసింది గూగుల్ పిక్చర్ లో కనిపిస్తుంది. 17112022లో పూర్తిగా కలర్ తో మీకు స్పష్టంగా కనిపిస్తుంది. దీన్ని 202211 నెలలో పూర్తిగా మీ టైంలో షీట్లు పెట్టి దానికి పూర్తిగా రోడ్లు వేసింది మీ ప్రభుత్వంలో కాదా? ఎవరున్నారండి అధికారంలో ఆ నాడు అబద్ధాలు రావు గారు, డ్రామారావు గారు. 2022 నవంబరులో మీ దొర పాలనే ఉంది కదా? ఇది నేను తయారు చేసింది కాదు కదా? ఇలా ప్రతి మ్యాపులో ప్రజాప్రభుత్వం వచ్చే వరకు ఐదు మ్యాపులు తెప్పించాను. ప్రతి మ్యాపులో 373 ఎకరాల 22 గుంటలకు నీ దొరల పాలనలోనే పూర్తిగా రేకులు పెట్టించింది మీరు. దాన్ని ఈ ప్రభుత్వం మీద ఈ మంత్రి మీద నిందలు మోపుతావా? ఎవరేశారు రేకులు? రిజిస్ట్రేషన్ ఎవరి టైంలో జరిగింది? మ్యుటేషన్ ఎవరి టైంలో జరిగింది? ఇంకో విచిత్రం ఏమిటంటే.. వాళ్లు నాలా చేయమంటే మేము చేయమన్నాం, నాలా చేయం అన్నందుకు కోర్టుకు పోయారు. కోర్టుకు పోయి కొట్లాడినం అంటున్నారు. కోర్టుకు 2022లో ఎస్ఎల్పీ నెంబర్ 154152022లో వారు సుప్రీంకోర్టుకు పోతే ఆ ఎస్ఎల్పీకి 2022లో పోతే మీ ప్రభుత్వం ఉన్నంత వరకు కౌంటర్ వేయలేదు. అంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 17032025 ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ కేసులు ఏ కోర్టులో పెండింగ్ ఉంటున్నాయని పరిశీలించిన తరువాత, దీని మీద ప్రభుత్వ పక్షాన పూర్తిగా కౌంటర్ మా ప్రభుత్వం తరువాత వేసింది. మా ప్రభుత్వం వచ్చిన ఇది ప్రభుత్వ స్థలము, దీన్ని నాలా చేయలేము అని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేమేశాం. మీరు వేయలేదే? కౌంటర్ వేసింది మేము. దీనిపై కొట్లాడుతుంది మేము.

మరొక విచిత్రం ఇది గుమస్తా తెలంగాణ పేపర్. ఈ గుమస్తా తెలంగాణ శకుని మామ ఆత్మది. శకుని మామ ఆత్మ గుమస్తా తెలంగాణలో కొట్లాడుతుంటది. ఈ గుమస్తా తెలంగాణలో హెడ్ లైన్ చూశారు. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ అని గుమస్తా తెలంగాణలో బ్యానర్ ఐటం రాస్తారు. రాసి మూడో రోజు ఈ ఐటం రాసిన మూడో రోజే మళ్లీ బ్యానర్ ఐటం. పొంగులేటి ఈ స్థలం కబ్జా. మొదటి రోజు మెగా కబ్జా అని రాస్తావ్, మూడో రోజు పొంగులేటి కబ్జా అని రాస్తావ్. దీంట్లో ఆంతర్యం ఏమిటి? నాకు తెలిసి ఈ మెగా ఆత్మ, ఈ శకుని ఆత్మ, ఈ శకుని పార్టీకి ఈ మెగా ఏం చేసిందో మీకు తెలియంది కాదు. ఐతే ప్రభుత్వం మారిన తరువాత ఆ ప్రభుత్వం దిగిపోయి ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మెగా ఈ ల్యాండ్ ను చేసుకుంటే వారికున్న డీల్స్ ఎవైతే ఇవ్వము అని బ్యానర్ వేసి రెండో రోజు.. ఈ గుమస్తా పేపర్ శకుని కొడుకు, అబద్ధాల రావు ఈ మెగా అధినేత రహస్యంగా కలుసుకున్నారు. మీ వాటా మీకొస్తది.మీకిచ్చేది మీకిస్తామని సెటిల్ అయిన తరువాత, దాన్ని తిప్పి ఈ ప్రభుత్వం మీద, ఈ మంత్రి మీద నింద మోపుతారు. మరి అబద్దాల రావు రోల్ ఏంటంటే.. శకుని మామ, వారి కుటుంబమే షేర్ చేసుకుంటే నా పరిస్థితి ఏమిటని ఈ అబద్దాల రావు రంగంలోకి వచ్చి దీనిపై వానర సైన్యాన్ని వేసుకొని, ఈ ల్యాండ్ 373 ఎకరాలు ఈ ప్రభుత్వం 7వేలకోట్లు మింగింది అంటారు. అసలు నాదర్గుల్ ల్యాండ్ కి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నిషేధిత జాబితాలో 22ఏలో ఉన్నదా అంటే.. యాజమానిగా ఉంది. ప్రభుత్వం ఎక్కడా మార్చలేదు. ఫుల్‌స్టాప్, కామా పెట్టలేదు. మేమేమి క్లియర్ చేశామా అంటే చేయలేదు. మీ ఊహించి ఇదంతా చేస్తున్నావు. నీ బాగోతం ఎక్కడ బయట పడుతుందోనని, పదేండ్లలో చేసిన బాగోతం ఎక్కడ బయటకొస్తుంది. రోజుకొ అబద్ధం కల్పించుకొని ప్రజల మధ్య తిరగడం తప్ప.. ఇందులో అసత్యం, సత్యం ఎంత ఉందో.. నేను చూపించిన ఆధారాల ప్రకారం, అబద్ధాల రావు, డ్రామారావు, వారి అధిపతి శకుని మామ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అంటే నీకు కమిషన్ వచ్చినంత వరకు నీ ప్రభుత్వంలో, మీ కుటుంబానికి సంబంధించిన ఆస్తుల పంపకం విషయం వచ్చే వరకు, అవి పరిష్కరించుకునే వరకు డ్రామారావు, అబద్ధాల రావు, శకుని, శకుని కూతురికి కూడా ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వరు. కూతురుకైనా, ఏ ఒక్క ఆరోపణలకైనా అబద్దాలరావు సమాధానం చెప్పాడా? కాళేశ్వరం, డైరీల గురించి ఎత్తుకుంది. ల్యాండ్ లు ఎలా కబ్జా చేసిందో ఎత్తుకుంది. దేనికైనా సమాధానం చెప్పిండా ఆ శకుని మామ కూతురుకు. నేను వేసే ప్రశ్నలు కాదు. నాదర్గుల్ ల్యాండ్ కు సంబంధించిన దాంట్లో రిజిస్ట్రేషన్ 2014 నీ ప్రభుత్వంలో జరిగింది. 2016 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వం. ఎస్ఎల్పీలో 2022లో కౌంటర్ వేయకుంటే, 2026లో కౌంటర్ వేసి కొట్లాడుతుంది మేము. 2021 నుంచి 2022 చివరి వరకు దాని చుట్టూ రేకులు పెట్టించి రోడ్లు వేయించింది మీ టైంలో. ఈ ప్రభుత్వానికి ఏం సంబంధం? ఎందుకు ప్రభుత్వంలోని మంత్రులను, నన్ను ఎందుకు లాగుతున్నావు? ఇంకో విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు దీంట్లో.. నా కొడుకు హర్షా రెడ్డి గురించి చెబుతాడు. దీంట్లో పార్టనర్ అంటాడు. ఏ మూడు కంపెనీలు దీంట్లో పార్టనర్లు అంటున్నాయో, ఏ కంపెనీలో ఈ భూమిని క్లెయిమ్ చేస్తున్నాయో, ఆ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో నా భార్యకానీ, నా కొడుకు కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎవరైనా ఉంటే.. ఛాలెంజ్.. అబద్ధాలు రావు.. ఏదో మ్యాటర్ తీసుకొచ్చి, అవుట్ డేటెట్ కేస్ తెచ్చి, దాన్ని ఇదిగో అని అబద్దాన్ని పేపర్ చూపించి చిత్రీకరించొద్దని ఖబర్దార్ అని వేదికగా హెచ్చరిస్తున్నా.

ఇక రెండో అంశం వట్టినాగులపల్లిది.. ఇదొక బాగోతం. ఇదొక పచ్చిబూతు. ఇది షా కుటుంబానికి సంబంధించిన కుటుంబ పంచాయితీ. వారందరూ కుటుంబ సభ్యులు. ఎప్పుడో 6070 సంవత్సరాల క్రితం కొనుక్కున్న భూమి. కుటుంబానికి సంబంధించిన భూమిలో ఒక పార్టనర్ దగ్గర ఆ ప్రభుత్వానికి సంబంధించిన వాళ్ళ టైంలో జరిగింది ఏదైతే ఉందో.. వట్టినాగులపల్లి కుటుంబ విషయాన్ని ప్రభుత్వానికి అంటగడతారు. ప్రభుత్వ మంత్రులకు, కుటుంబ సభ్యులకు అంటగడతారు. అక్కడ యుద్ధం ఏంది? దాంట్లో నీ స్వార్థం ఏంటి? ఏ లాభ ఆక్షేపణ లేకుండా ఈ అబద్ధాల రావు కానీ, ఈ డ్రామారావు కానీ, శకుని మామ కానీ లాభ ఆక్షేపణ లేకుండా పుల్ల తీసి ఇటు పెట్టరు. వారొకచ్చిన లాభమేంటో చెబుతాను. షా కుటుంబానికి సంబంధించిన ఒక కుటుంబ సభ్యుడి దగ్గర ఒక కంపెనీ డెవలప్మెంట్ తీసుకుంది. ఆ కంపెనీలో నా కొడుకు కూడా భాగస్వామి. ఆ కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకుంటే, ఆ డెవలప్మెంట్ కు సంబంధించిన షా కుటుంబానికి సంబంధించిన ఆస్తి.. ప్రజలంతా వివరాలను చూడాల్సిందిగా విన్నవిస్తున్నా. ఇది వట్టినాగులపల్లిలో వారు చెబుతున్న భూములు. ఈ భూముల్లో ఏందయ్యా అంటే.. మ్యాప్‌లో గ్రీన్ కలర్ సంబంధించినది. ఆ హోమ్, ఈ హోమ్ అని పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ ఉంది కదా.. అబద్ధాల రావు, డ్రామారావు, శకుని మామకు సంబంధించిన సంస్థ ఆ హోమ్, ఈ హోమ్ అని ఒకటి ఉంటుంది. దానికి సంబంధించిన సంస్థ ఈ గ్రీన్ కలర్ కు సంబంధించింది డెవలప్మెంట్ తీసుకుంది. ఈ బ్లూకలర్ కు సంబంధించింది ఇంకొకరు తీసుకున్నారు. దాంట్లో నా కొడుకు ఒక భాగస్వామి. ఒక ఈ రెడ్ కలర్ కు సంబంధించింది షా కుటుంబం పంచాయితీ ఉంది. అది వారి అన్నదమ్ములది. దీంట్లో ఆనాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఓఆర్ఆర్ ఏర్పాటు చేసేటప్పుడు, ఓఆర్ఆర్ లో సర్వే నెంబర్లకు చెందని కొంత ఆస్తి ప్రభుత్వం సేకరించింది. సేకరించినప్పుడు భూమి తగ్గింది. భూమి ప్రభుత్వం తీసుకున్న తరువాత ఏదైతే బలవంతులు ఉంటారో, ఎవరైతే అధికార పార్టీ అండ ఉంటదో, వారిది నాదని ఫెన్సింగ్ వేసుకొని డిమార్కేషన్ చేసుకుంటారు. అలా చేసుకున్నదే ఈ గ్రీన్ పార్ట్. ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ ఒక ఓనరు దగ్గర నుంచి చేసుకుంది. షా కమ్యూనిటీకి సంబంధించింది కాదు. ఈ ఆ హోమ్ ఈ హోమ్ ఏదైతే ఉందో.. వీళ్ల కోసమని ఈ ఓఆర్ఆర్ పోయిన భూమి తమకు సంబంధం లేదు. మా బిట్ ఇదని ఈ గ్రీన్ పార్ట్ కు సంబంధించిన 21 ఎకరాల 28 గుంటలు పొజిషన్ లోకి వచ్చారు. ఎప్పుడైతే ఓఆర్ఆర్ పోయిందో. అది పోయిన తరువాత ఆ ఓఆర్ఆర్ వాళ్ల షేర్ డిలీట్ చేసుకోకుండా ఆ కుటుంబంలో వచ్చిన సమస్య. దానికి ప్రభుత్వానికి సంబంధం లేదు.

19082023 నాడు సుప్రీం కోర్టు ఆదేశాలను సారం, ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా ఈ భూమిని ఆ శకుని మామకు సంబంధించిన ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకున్న భూమిని నాలా కన్వర్షేన్ ఆ నాటి ప్రభుత్వం చేసింది. ఎన్నికలకు 15 రోజుల ముందు. చేసి దాంట్లో అనేక లావాదేవీలు పెట్టుకొని దాన్ని చుట్టూ ఫెన్సింగ్ చేశారు. రేకులు పెట్టారు. పెట్టి దాన్ని పొజిషన్ లో తీసుకున్నారు. అమాయకుడైన సర్వే నెంబర్ 245, షాకు సంబంధించిన కుటుంబ సమస్య ఏదైతే ఉందో.. ఈ భూమి అతన్ని రెచ్చగొట్టి దాన్ని పరిపరి విధాలుగా చిత్రీకరించారు. దానికి కారణంగా గ్రీన్ లో రావలసిన లావాదేవీలు, యదార్థంగా పోయిన భూమి తగ్గితే వారి షేర్ తగ్గుతుంది. అందుకే షేర్ తగ్గుతుందనే లక్ష్యంతో షా ను రెచ్చగొట్టి ఈ రాద్ధాంతమంతా చేసి.. దీంట్లో ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు సంబంధం ఉందని దీనికో రంగు వేస్తాడు. దీంట్లో ఇంకో పచ్చి అబద్ధాం ఆడుతాడు. ఇది పల్లవి షా ఎవరైతే రెడ్ కలర్ కు సంబంధించిన ఓనర్లలో ఒక ఓనర్ కూతురు. ఆమె డిస్ట్రిక్ట్ కలెక్టర్ కు లెటర్ రాశారు. సర్వే చేయాల్సిన నోటీసు మాకు అందింది. అసలు ఈ సర్వేకు సంబంధించిన మా భూమి ఇది అని ఆమె నోటీసు అందినట్లు ఆక్నాలెడ్జ్ మెంట్ కు సంబంధించిన విషయం లెటరులో ఉంది. ఆమె స్వయంగా రాసిన లెటర్. వీరేమంటారంటే అసలు వాళ్లు నోటీసు ప్రభుత్వం సర్వే చేస్తున్నట్లు ఇవ్వలేదు. సర్వే చేసేది షా కుటుంబానికి తెలియదని విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు. అసలు రహస్యంగా మళ్లీ చెబుతున్నా, దీంట్లో నా కొడుకు కేవలం డెవలప్మెంట్ కు తీసుకున్న కంపెనీలో పార్టనర్. అది డెవలప్మెంట్ కు తీసుకున్నాం తప్ప కొనలేదు. దాన్ని సర్వే చేయడానికి నోటీసు ఇవ్వటం దగ్గర ఉంది. దీంట్లో అబద్ధాల రావు, డ్రామారావు కంపెనీ ఎంటర్ అవ్వడానికి కారణం ఆ హోమ్, ఈ హోమ్ కు సంబంధించిన కొంత భూమి ఓఆర్ఆర్ పోయింది తగ్గితే, కోర్టలర్ తగ్గుతుందని దాన్ని ప్రభుత్వంపై రుద్దడం బాధాకరం. గౌరవ కోర్టులో వివాదం ఉంది. కోర్టు ఏ రకమైన తీర్పు ఇస్తే ప్రభుత్వం ఆ తీర్పుకు కట్టుబడి ఉంటుంది. దీంట్లో ప్రభుత్వం ప్రత్యేకమైన ఇంట్రెస్ట్ ఏమి ఉండదు.

కొత్వాల్‌గూడ విషయంలో అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం మీద పలు అబద్దాలు మాట్లాడారో.. అది కూడా పచ్చి అబద్ధాలు..అబద్ధాల రావు గురించి ఇది కూడా చెప్తా. దీంట్లో, ఏదైతే కొత్వాల్ గూడ లో క్రషర్ కు సంబంధించిన సబ్జెక్ట్, రాఘవ కన్ స్ట్రక్షన్ హైదరాబాద్ లో రేడియల్ రోడ్డు వేస్తోంది. ఆ రేడియల్ రోడ్డు డిపార్ట్మెంట్ కు తిరుమల కన్ స్ట్రక్షన్ మెటల్ సప్లై చేస్తోంది. 2007 నుంచే క్రషర్ నడుపుకుంటోంది. అక్కడున్న రైతుల దగ్గర ల్యాండ్ లీజుకు తీసుకొని కుమార రాజు అనే అతను క్రషర్ నడుపుకుంటున్నారు. అందులో కూడ చిన్న ఇల్లు అతనికి ఉంటుంది. పవర్ బిల్లు కూడా ఉంటాయి. ఎప్పటి నుంచో వస్తున్న కరెంటు బిల్లులు ఎస్టాబ్లిష్మెంట్ అయ్యింది. మోకాలికి బోడుగుండుకు ముడివేసి రాఘవ కన్ స్ట్రక్షన్ సంబంధం ఉండదంటాడు. మంత్రి కుటుంబానికి సంబంధం ఉంటుందంటాడు. తిరుమల మెటల్ ఇండస్ట్రీస్ కరెంట్ బిల్లు అక్కడే ఉంటుంది. కరెంట్ ఉంటుంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇస్తాను. దీనికి సంబంధించిన దాంట్లో ఓఆర్ఆర్ వచ్చిన తరువాత కాలుష్యం గుర్తించి ప్రాంతంలోని క్రషర్లను సీజ్ చేశారు. తీసేయమని ఆదేశించారు. క్రషర్ తీసేసిన తరువాత, రాఘవ కన్ స్ట్రక్షన్ మెటీరియర్ అవసరం ఉందో.. బుద్వేల్ లో వందలాది ఎకరాలు ఆక్షన్ పెట్టారు. ఆ ప్రదేశంలో బండను పగలకొట్టి రోడ్లు వేసి, ఆ రాక్ మక్కుకు సంబంధించిన మక్కుని క్రష్ చేస్తే తిరుమల వారి నుంచి రాఘవ కన్ స్ట్రక్షన్ కొనుకున్నారు. దానికి పూర్తి డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆ క్రషర్ ఒరిజినల్ గా కర్నూలులో రాఘవ కన్ స్ట్రక్షన్ క్రషనర్, వర్క్ అయ్యాక అమ్మేటప్పుడు తిరుమల మెటల్ ఇండస్ట్రీ వాళ్లు కొనుకున్నారు. క్రషర్ పెట్టుకొని కొత్తగా కోరీలు తిరుమల ఇండస్ట్రీ వారు ఏం చేయలేదు. ఒక బ్లాస్టర్ కూడా చేయకుండా, బుద్వేల్ ల్యాండ్ రోడ్లకు వచ్చే స్పాయిల్ తిరుమల ఇండస్ట్రీ మెటల్స్ వారు క్రష్ చేస్తే రాఘవ వారు కొని వాడుకోవడం జరిగింది. దీంట్లో ఆర్టీఏ కింద అబద్ధాల రావు టీం, డిపార్ట్మెంట్ వాళ్లను లెటర్ అడుగుతారు, దాంట్లో మైనింగ్ వారు, అసెంబ్లీలో ఇదిగో పేపర్ అని చూపించేది, రాఘవ ఎంత సీనరైజ్ కట్టాలని చూపిస్తారు. ఆ మెటల్ కు సంబంధించిన సీనరైజ్ అనేది హెచ్ఆర్డీసీఎల్ రేడియల్ రోడ్ ఫార్మేషన్ చేసే డిపార్ట్మెంట్, వారు రెండు కోట్ల 77 లక్షలు కడతారు, నిన్ననో మొన్ననో మళ్లీ కట్టారు. అయితే క్రషర్ కు , రాఘవ సంస్థకు సంబంధం ఏంటి. మొదటి నుంచి తిరుమల మెటల్ ఇండస్ట్రీ వారిదనేది ఆధారం ఉంది. పూర్తి ఎస్టాబ్లిష్మెంట్ డాక్యుమెంట్ ఉంది. అయితే దీనికి సంబంధించిన దాంట్లో ఏదైతే తిరుమల మెటల్ ఇండస్ట్రీకి సంబంధించిన దాంట్లో జీఎస్టీ, ఇతర రాత్ర కూడా పూర్తి ఆధారాలతో ఉన్న పేపర్లు మీకిస్తా. పవర్ బిల్, ప్రతిదీ ఉంటుంది. రాఘవ కన్ స్ట్రక్షన్ కు, క్రషర్ కు సంబంధం ఏంది? ఎట్లంటవు? అంటే ఇదిగో అధ్యక్ష అని అసెంబ్లీలో చెబతాడు. ఆ అబద్ధాల రావు ఉరి వేయమంటడు.. లీటర్ పెట్రోల్ కొనడానికి వంద రూపాయలు ఉంటుంది కానీ, అగ్గిపెట్ట లేదన్నదాంట్లో అబద్ధం ఎంతుందో.. ఇది కూడా అంత అబద్ధం. నిజాలను అబద్ధాలు, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించాలని తాపత్రయం. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కథ చెప్పుకుంటారు. అటవీ ప్రాంతాల్లో జీవరాశులు ఉంటాయి. జీవరాశులు ఒకరోజు ఒక సింహం, ఒక పంది ఎదురుపడ్డాయంట. సింహం అడవి పంది ఎదురుపడ్డాయంట. పంది ఈ సింహాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తుందట. నువ్వేం చేయలేవు, నువ్వది చేయలేవు, నువ్విది చేయలేవు. ఎత్తుగా లావుగా ఓ ఉన్నవ్ అని ప్రేలాపనలు పలుకుతుందట. పేలి సింహానికి ఒక స్టేజీలో కోపం వచ్చిందట.. వస్తే సింహం రెండొడగులు ముందుకు వేసేసారికి అడవి పంది పక్కనే పెద్ద బురద గుంటలో పోయి.. మొత్తం బురద పూసుకొచ్చి ఇప్పుడు రమ్మంటుందట.

# ప్రపంచానికి శాంతి అత్యవసరం, యుద్ధం కాదు.

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

ఈ ప్రపంచానికి యుద్ధం కాదు, శాంతి కావాలి అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ పిలుపునిచ్చారు మరియు ఆయన మాట్లాడుతూ భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోవడానికి బిజెపి ప్రభుత్వం సిద్ధంగా లేదని,అమేరికా దేశం నుండి వచ్చే సంక్షోభాన్ని నివారించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని మన దేశ ప్రజలు అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో భారత ప్రధాని చొరవ తీసుకోక పోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.

కానీ ఇరాన్ మరియు అమెరికా మధ్య ఈ రెండు వారాల యుద్ధ విరమణ తీసుకురావడంలో పాకిస్తాన్ కీలక పాత్ర పోషించడం మనకు ఆందోళన కలిగించే విషయం. ఒక దేశం, ఇది ఉగ్రవాదానికి ఆశ్రయం ఇస్తుంది మరియు ఆర్థికంగా దివాళా తీసే స్థితిలో ఉంది —— అదే దేశం ఈరోజు గ్లోబల్ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది —— కానీ భారత్ ఈ మొత్తం వేదిక నుంచి గైర్హాజరైంది. దీనిని చిన్న విషయంగా తీసుకుని పట్టించుకోక పోవడం మూర్ఖత్వం. ఇది చిన్న విషయం కాదు. భారత్, శతాబ్దాలుగా ప్రపంచానికి నైతిక మార్గదర్శిగా ఉన్న దేశం, ఈరోజు ఒంటరిపడింది. మనం ప్రపంచ వేదికపై వదిలేసిన వ్యూహాత్మక స్థలాన్ని పాకిస్తాన్ వేగంగా ఆక్రమించింది. ఇదిలా ఉండగా, భారత్ బహిరంగంగా ఇజ్రాయెల్ మరియు అమెరికా వైపు నిలిచింది. అమెరికా అధ్యక్షుడు ఇరాన్‌ను అణుబాంబుతో నాశనం చేస్తామని చేసిన బెదిరింపును కూడా మన ప్రభుత్వం ఖండించే నైతిక ధైర్యం చూపలేదు. ఒక చారిత్రక మలుపులో భారత్ చరిత్రలో తప్పు వైపు నిలబడాలని నిర్ణయించుకుంది.

ఒక బలహీనమైన ప్రధానమంత్రి కారణంగా భారత్ భారీ మూల్యం చెల్లించింది. ప్రపంచానికి మన ధైర్యం, న్యాయం అవసరమైన సమయంలో, ప్రధానమంత్రి మోదీ భయపడే ధోరణి ఎంచుకున్నారు. అమెరికా మరియు ఇజ్రాయెల్ చేత బ్లాక్‌మెయిల్‌కు గురవుతున్న వ్యక్తి భారత్ ప్రధానిగా ఉండటం దేశాన్ని నిరాశపరిచింది. చరిత్ర నరేంద్ర మోదీని ఎప్పటికీ క్షమించదు, ఎందుకంటే ఆయన పాకిస్తాన్‌కు భారతదేశ ఖాతాలో ఈ విధమైన గ్లోబల్ పాత్ర పోషించే అవకాశాన్ని ఇచ్చారు —— ఈ దేశం మిమ్మల్ని క్షమించదు మోదీ గారు.

# హీరోలు దేవుళ్లవుతున్న వేళ.. మానవత్వం ఏమవుతోంది?



నేటి తెలుగు సమాజంలో అభిమాని అనే పదానికి ఉన్న అర్థం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు అభిమానం అంటే అది కేవలం ఒక నటుడి ప్రతిభను మెచ్చుకోవడం, సినిమా చూసి ఆనందించడం మాత్రమే. కానీ, నేడు అది ఒక వ్యసనంగా, ఒక అంధత్వంగా రూపాంతరం చెందింది. రాత్రిపూట థియేటర్ల ముందు పడిగాపులు పడటం, భారీ కటౌట్లకు వేల లీటర్ల పాలాభిషేకాలు చేయడం, ప్రాణాలకు తెగించి రచ్చ చేయడం ఇవన్నీ నేడు అభిమానం అనే ముసుగులో చెలామణి అవుతున్నాయి. ఈ పరిణామం మన సంస్కృతిని, యువత భవిష్యత్తును ఎటువైపు తీసుకెళ్తోంది? మనం ఎక్కడ తప్పు చేస్తున్నాం? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఘనమైన చరిత్ర ఉంది. ఎన్.టి.ఆర్, ఏ.ఎన్.ఆర్ వంటి మహానటులు తమ నటనతో ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. అప్పట్లోనూ అభిమానులు ఉండేవారు, కానీ ఆ అభిమానంలో ఒక రకమైన గౌరవం ఉండేది. నటుడికి, అభిమానికి మధ్య ఒక హుందాతనమైన దూరం ఉండేది. కానీ కాలక్రమేణా ఆ దూరం చెరిగిపోయింది. హీరో అనేవాడు కేవలం నటుడిగా కాకుండా ఒక దేవుడి గా మారిపోయాడు. అభిమాని ఒక భక్తుడిగా మారిపోయాడు.హీరోను ఆరాధించడం ఒక భావన అయితే,హీరోలా జీవించాలని అనుకోవడం ఒక భ్రమ. ఈ రెండింటి మధ్య ఉన్న సన్నని గీతను దాటినప్పుడే సామాజిక విలువల పతనం మొదలవుతుంది.

సినిమా అంటే ఒక కల్పిత కథ. అందులో హీరో చేసే సాహసాలు, చెప్పే డైలాగులు కేవలం వినోదం కోసమే. కానీ, వాస్తవ జీవితంలో కూడా ఆ హీరో ఏదో అద్భుతం చేస్తాడని, అతను ఏది చేసినా కరెక్ట్ అని నమ్మడం అంధత్వం కాక మరేమిటి? గతంలో కొన్ని సంఘటనలు చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తుంది. హీరో సినిమా రిలీజ్ సందర్భంగా బహిరంగంగా కాల్పులు జరపడం, బస్సులు తగలబెట్టడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటివి చూశాం. ఇవన్నీ అభిమానం పేరుతో జరిగిన సామాజిక నేరాలు. విచారకరమైన విషయం ఏంటంటే, సదరు హీరోలు తమ అభిమానుల అనాగరిక చర్యలను కనీసం ఖండించకపోవడం, లేదా బాధ్యత వహించకపోవడం. నేటి యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని హీరోల కోసం ధారపోస్తున్నారు. తమ సొంత కెరీర్ కంటే, తమ కుటుంబ బాధ్యతల కంటే హీరో సినిమా కలెక్షన్లే ముఖ్యం అని భావించే స్థాయికి వెళ్లారు.మధ్యతరగతి కుటుంబాల్లో ఒక హీరో సినిమా రిలీజ్ అయితే, మొదటి రోజు టికెట్ కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తారు. అదే సమయంలో ఇంట్లో పిల్లల స్కూల్ ఫీజులు కట్టడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇది కల్పితం కాదు, మన కళ్లముందు ఉన్న చేదు నిజం. సోషల్ మీడియాలో తమ హీరో గురించి గొప్పగా చెప్పుకోవడానికి, ఇతర హీరోల అభిమానులతో అసభ్యకరమైన పదజాలంతో గొడవ పడటానికి గంటల కొద్దీ సమయాన్ని వృథా చేస్తున్నారు. ఒక వ్యక్తిని అతిగా ఆరాధించడం వల్ల, యువతలో తమపై తమకున్న నమ్మకం తగ్గిపోతుంది. తన లోపల ఉన్న నాయకుడిని తట్టిలేపడం మానేసి, తెరపై కనిపించే బొమ్మకు బానిసగా మారిపోతున్నారు.మన భారతీయ సంస్కృతిలో ఆరాధన అనేది ఒక గొప్ప గుణం. మనం గురువులను, పెద్దలను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను ఆరాధిస్తాం. కానీ ఆ ఆరాధన వెనుక ఒక ప్రయోజనం, ఒక విలువ ఉండేవి. నేటి హీరో ఆరాధన కేవలం ఇమేజ్ చుట్టూ తిరుగుతోంది.సినిమాలో హీరో ఒక సిగరెట్ తాగితే అది స్టైల్, కానీ బయట యువత దాన్ని అనుకరించడం ఆరోగ్యానికి చేటు. సినిమాలో హీరో పది మందిని కొడితే అది మాస్, కానీ బయట గొడవలు పడితే అది క్రైమ్. అభిమానులు ఈ ప్రాథమిక వ్యత్యాసాన్ని గమనించలేకపోతున్నారు. సినిమా అనేది ఒక వ్యాపారం అని, హీరో ఒక ఉద్యోగి అని గుర్తించడంలో విఫలమవుతున్నారు.ప్రస్తుత కాలంలో హీరో ఆరాధన అనేది కేవలం థియేటర్లకే పరిమితం కాలేదు. సోషల్ మీడియాలో ఇదొక పెద్ద పరిశ్రమగా మారింది. ఫ్యాన్ పేజీలు, వైరల్ వీడియోలు, ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్‌లు యువతను ఒక మాయా ప్రపంచంలో బంధిస్తున్నాయి. ఒక హీరో ఇంటర్వ్యూ ఇస్తే, అందులో ఉపయోగించిన పదాలను వేద వాక్కులుగా భావించడం, అతడి వ్యక్తిగత జీవితాన్ని కూడా తమ సొంత జీవితంలా భావించడం వంటివి విలువల పతనానికి నిదర్శనం. యువత తమ కలలను మర్చిపోయి, హీరో కలల సాకారానికి సాధనాలుగా మారిపోతున్నారు.సినిమా చూడటం తప్పు కాదు, నటుడిని ఇష్టపడటం తప్పు కాదు. కానీ ఆ ఇష్టానికి ఒక హద్దు ఉండాలి. అభిమానం అనేది తర్కానికి, ఆలోచనకు అతీతం కాకూడదు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలకు నిజమైన హీరోలను పరిచయం చేయాలి. ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో పోరాడే సైనికులు, దేశానికి అన్నం పెట్టే రైతులు, సమాజంలో మార్పు తెచ్చే శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు వీరు అసలైన హీరోలు. వీరి జీవిత గాథలు యువతలో స్ఫూర్తిని నింపాలి.ఒక నటుడి నటనను మెచ్చుకోండి, కానీ అతడి అలవాట్లను, ప్రవర్తనను గుడ్డిగా అనుకరించకండి. ఈ హీరో కోసం నేను చేస్తున్న పని వల్ల నా కుటుంబానికి లేదా సమాజానికి ఏమైనా ఉపయోగం ఉందా? అని ప్రతి అభిమాని తనను తాను ప్రశ్నించుకోవాలి.చివరిగా ఒక మాట ప్రతి మనిషి తన జీవితానికి తానే హీరో. సినిమాలో హీరో మీ కోసం పోరాడుతున్నట్లు కనిపిస్తాడు, కానీ అది కేవలం తెర మీద మాత్రమే. మీ జీవితంలో వచ్చే కష్టాలతో పోరాడేది మీరు మాత్రమే. మీ కన్నీళ్లు తుడిచేది మీ కుటుంబం మాత్రమే. మీ భవిష్యత్తును నిర్మించుకోవాల్సింది మీరే.తెరపై మెరిసే రంగుల ప్రపంచం మీ కళ్లను మిరిమిట్లు గొలిపేలా చేయవచ్చు, కానీ ఆ వెలుతురులో మీ సొంత జీవితం మసకబారకుండా చూసుకోండి. సినిమాని కేవలం వినోదంగా మాత్రమే చూడండి. అభిమానాన్ని ఒక బాధ్యతగా మార్చుకోండి, బానిసత్వంగా కాదు. అప్పుడే మన సమాజంలో విలువల పతనాన్ని అడ్డుకోగలం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# రైతు భరోసా :రైతులకు గుడ్‌న్యూస్..

- **2వ విడత రైతు భరోసా డేట్ ఫిక్స్.. ఆ రోజే అకౌంట్లోకి డబ్బులు**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**




అన్నదాతలకు అండగా నిలిచేందుకు రైతు భరోసా పథకం కింద తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పెట్టబడి సాయం రెండో విడత డేట్ ఫిక్స్ అయింది. ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఇప్పటికే తొలి విడతగా ఎకరాకు రూ.6,000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం రెండో విడత ఆర్థిక సాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

ఏప్రిల్ 15 లోపు రెండో విడత డబ్బులను రైతుల అకౌంట్లలో జమ చేయనుంది. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులందరికీ ఇది వర్తిస్తుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

**మొదటి విడత పంపిణీ**

గత నెల మార్చి 22న సిద్దిపేట జిల్లాలో రైతు భరోసా మొదటి విడత నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు సీఎం రేవంత్ రెడ్డి. తొలి విడతలో మొత్తం 70 లక్షల మంది భూయజమానుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ. 3,590 కోట్లు జమ చేశారు.

ఈ విడతలో భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా, ఒక ఎకరం కంటే తక్కువ ఉన్న వారు, అంతకంటే ఎక్కువ ఉన్న రైతులకు కూడా ఎకరాకు రూ. 6,000 వరకు సాయం అందింది.

**రెండో విడతలో వీరికే డబ్బులు**

ఇక రెండో విడతలో ప్రభుత్వం ఒక ఎకరం నుండి ఐదు ఎకరాల మధ్య భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది.

మొదటి విడతలో అందిన మొత్తాన్ని మినహాయించి, ఐదు ఎకరాల వరకు ఉన్న మిగిలిన విస్తీర్ణానికి సరిపడా బ్యాలెన్స్ మొత్తాన్ని ఈ విడతలో జమ చేస్తారు. అర్హులైన రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసేందుకు, రెండవ విడత పంపిణీ కోసం దాదాపు రూ.2,700 కోట్లను సమకూర్చుకోవాలని ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడత**

ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని దశలవారీగా పంపిణీ చేసే వ్యూహాన్ని ప్రభుత్వం రూపొందించిందని, ఇందులో భాగంగా రెండవ విడతను ఏప్రిల్ మధ్య నాటికి విడుదల చేయాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. మూడవ, చివరి విడతను ఏప్రిల్ నెలాఖరులోగా జమ చేసే అవకాశం ఉంది.

దీనితో యాసంగి సీజన్ కోసం కేటాయించిన మొత్తం రూ.9,000 కోట్ల ఆర్థిక సహాయం పంపిణీ ప్రక్రియ పూర్తవుతుంది.



# మహనీయుల జయంతి సందర్భంగా సమానత్వ స్వరానికి యువత నినాదం

- **బ్లూ–గ్రీన్–బ్లాక్ కవాతు పోస్టర్ ను ఆవిష్కరించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**

“అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గాన్ని యువత ఆచరణలో పెట్టాలనీ... సమాజంలో మార్పుకు వారు ముందుండాలి” అని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

**బుధవారం సచివాలయంలో**

తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ (TMV JAC), తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ (TSYA) ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీన నిర్వహించనున్న

బ్లూ-గ్రీన్-బ్లాక్ కవాతు సభ పోస్టర్ ను బుధవారం సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను ఈ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన సమయం వచ్చిందని సూచించారు.

కవాతు సభ ద్వారా దళిత, బహుజన మహనీయుల ఆలోచనలను సమాజంలోని ప్రతి వర్గానికి చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొననుండగా, అంబేద్కర్ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారనీ నిర్వాహకులు తెలిపారు.

ఈ కవాతు సందర్భంగా అవగాహన ర్యాలీలు, ప్రముఖ వక్తల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్లూ, గ్రీన్, బ్లాక్ రంగులతో ఐక్యత, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే విధంగా కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దళిత, బహుజన మహనీయుల ఆశయాలను యువతలో నాటే దిశగా ఈ కార్యక్రమం మరో ముఖ్యమైన అడుగుగా నిలవనుందని నిర్వాహకులు డా. పిడమర్తి. రవి గారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ విద్యార్థి JAC రాష్ట్ర అధ్యక్షులు జోగు. గణేష్ గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్ తెలంగాణ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క. మహేష్ దేవరకొండ. నరేష్ మల్లేష్ వంశీ సామాజిక కార్యకర్తలు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘాలు నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేసవిలో కుక్కలు రెచ్చిపోయి కరుస్తాయి.. ఎందుకో తెలుసా..?

తెలుగు రాష్ట్రాల్లో కుక్క కాట్ల ఘటనలు అధికంగా ఉన్నాయి. ఏడాదిలో లక్షల సంఖ్యలో ఈ ఘటనలు ఉన్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వేసవిలో కుక్కలు మరింత రెచ్చిపోతాయి.

వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఇవి మనుషులపైనే కాదు.. జంతువుల మీద కూడా తీవ్ర ఒత్తిడిని పెంచుతాయి. ఇంట్లో కుక్కలే కాదు.. వీధి కుక్కలు సైతం అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురవుతాయి. దీంతో కుక్కల ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటాయి. దాంతో కుక్కలు మనుషులపై దాడి చేసే ఘటనలు గణనీయంగా పెరుగుతున్నాయని అధ్యయనాలు సైతం సూచిస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఏటా ఈ కుక్క కాట్ల ఘటనల సంఖ్య భారీగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా 4 లక్షలు ఉండగా.. తెలంగాణలో 3.33 లక్షల కుక్క గాట్ల సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కుక్క కాట్ల వల్ల మరణాలు సైతం భారీగా ఉంటున్నాయి. వేసవి సమయంలో పిల్లలను కుక్కలకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని పశు వైద్యులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

**వేసవిలో కుక్కలు రెచ్చిపోయి కరుస్తాయి..**

**ఎందుకో తెలుసా..?**

తెలుగు రాష్ట్రాల్లో కుక్క కాట్ల ఘటనలు అధికంగా ఉన్నాయి. ఏడాదిలో లక్షల సంఖ్యలో ఈ ఘటనలు ఉన్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వేసవిలో కుక్కలు మరింత రెచ్చిపోతాయి.

**వేసవిలో కుక్కలు రెచ్చిపోయి కరుస్తాయి..**

**ఎందుకో తెలుసా..?**

వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఇవి మనుషులపైనే కాదు.. జంతువుల మీద కూడా తీవ్ర ఒత్తిడిని పెంచుతాయి. ఇంట్లో కుక్కలే కాదు.. వీధి కుక్కలు సైతం అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురవుతాయి. దీంతో కుక్కల ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు చోటు చేసుకుంటాయి. దాంతో కుక్కలు మనుషులపై దాడి చేసే ఘటనలు గణనీయంగా పెరుగుతున్నాయని అధ్యయనాలు సైతం సూచిస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఏటా ఈ కుక్క కాట్ల ఘటనల సంఖ్య భారీగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా 4 లక్షలు ఉండగా.. తెలంగాణలో 3.33 లక్షల కుక్క గాట్ల సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కుక్క కాట్ల వల్ల మరణాలు సైతం భారీగా ఉంటున్నాయి. వేసవి సమయంలో పిల్లలను కుక్కలకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని పశు వైద్యులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

**వేడి ప్రభావం కారణంగా..**

మనుష్యుల్లో వలే కుక్కలకు చెమట గ్రంథులు తక్కువగా ఉంటాయి. అవి శరీర ఉష్ణోగ్రతను సులభంగా నియంత్రించుకోలేవు. దాంతో వేసవిలో కుక్కలు వేడితో కూడిన ఒత్తిడికి గురవుతాయి. వేసవిలో నీటి కొరత అధికంగా ఉంటుంది. అలాగే విధి కుక్కలకు ఆహారం కూడా లభించదు. ఈ నేపథ్యంలో కుక్కల్లో అధిక ఒత్తిడిని ప్రేరేపిస్తాయి. అలాంటి పరిస్థితుల్లో కుక్కల్లో చిరాకు, అసహనం పెరుగుతుంది.

వేసవిలో వేడి అధికంగా ఉండడంతో.. త్వరగా ఆగ్రహానికి లోనవుతాయి. ఆకలి, దాహం తదితర అంశాలు వాటిలో దాడి స్వభావాన్ని పెంచుతాయి. కొన్ని సార్లు ఎవరు ఏమి అనకపోయినా.. కుక్కలు వాతంతటికి అవే మనుషులపై దాడి చేస్తాయి.

ఈ వేసవిలో ఆహారం, నీరు దొరకక పోవడంతో.. ఇతర ప్రాంతాలకు కుక్కలు వెళ్లతాయి. ఆ సమయంలో అక్కడ నివసిస్తున్న కుక్కలతో ఘర్షణ జరుగుతుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న మనుషులపై సైతం దాడికి కుక్కలు దిగుతాయి.

**ఈ జాగ్రత్తలు పాటించాలి..**

కుక్క కళ్లలోకి నేరుగా చూడకూడదు. అది సవాల్‌గా భావిస్తుంది.

రాళ్లు విసరడం, చేతులు ఎత్తడం వంటి చర్యలు వాటిని రెచ్చగొడతాయి.

కుక్క దగ్గరకు వస్తే పరిగెత్తకుండా నెమ్మదిగా ఆగాలి.

కుక్కలు ఘర్షణ పడుతున్నప్పుడు వాటి వద్దకు వెళ్ల కూడదు.



పెంపుడు కుక్కలను తలపై కాకుండా నడుంపై నిమరాలి

**కుక్క కరిస్తే తక్షణమే ఇలా చేయండి..**

కుక్క కరిచిన వెంటనే.. గాయాన్ని సబ్బు, మంచి నీటితో కనీసం 10 నుంచి 15 నిమిషాలు కడగాలి. అలా చేయడం వల్ల రేబిస్ వైరస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

గాయాన్ని శుభ్రం చేసిన తర్వాత.. దానిపై యాంటిసెప్టిక్ క్రీమ్ లేదా లోషన్ రాయాలి.

ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. వైద్యుడి సలహా మేరకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి.

కుక్క కరిచిన రోజుతోపాటు 3,7,14, 28వ రోజుల్లో వ్యాక్సిన్ వైద్యుని సలహాతో తీసుకోవాలి.

కుక్క చిన్నగా కరిచినా.. చర్మంపైన గీ పడినా కూడా వ్యాక్సిన్ తీసుకోవాలి. ఎందుకంటే రేబిస్ ప్రాణాంతకమైంది.

కుక్క కరవడం వల్ల గాయం తీవ్రంగా ఉంటే.. కుట్లు వేయవద్దు. అలా చేస్తే రేబిస్ వైరస్ గాయం లోపలే ఉండిపోయే ప్రమాదం ఉంది.

**అసలు ఇలా చేయకండి..**

గాయంపై కారం, ఉప్పు, పసుపు తదితర పదార్థాలు పెట్టవద్దు. గాయాన్ని గట్టిగా కట్టకూడదు.



రంగ కవిత గౌడ్ వెలుతురు
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్



# చట్టాలు పక్కన.. నాలా పై కట్టడం ఎత్తున..

- **నాలా బఫర్ జోన్‌లో రెండంతస్తుల అక్రమ భవనం..**
- **నాలా కబ్జాపై 'హైడ్రా' మౌనం.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం..**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 8 వెలుతురు:**







వివిధ శాఖల మధ్య సమన్వయలేమి అక్రమార్కుల పాలిట వరంగా మారింది. దర్జాగా నాలాను కబ్జా చేసి బఫర్ జోన్‌ను మింగేసి ఎంచక్కా భారీ ఎత్తున భవంతులను నిర్మిస్తున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆక్రమణల పై ఉక్కుపాదం మోపాల్సిన మున్సిపల్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం. నగరంలో అక్రమ కట్టడాలపై కఠిన చర్యలతో పేరు తెచ్చుకున్న 'హైడ్రా' వ్యవస్థకు సవాల్‌గా కూకట్ పల్లిలో నాలా ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆల్విన్ కాలనీ పరిధిలోని షిరిడి నగర్‌లో నాలా బఫర్ జోన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పలు మార్లు వార్తలు వెలువడినప్పటికీ, సంబంధిత అధికారుల్లో ఎలాంటి స్పందన కనిపించకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. స్థానికుల వివరాల ప్రకారం, నాలా బఫర్ జోన్‌ను ఆక్రమిస్తూ నిర్మాణం ప్రారంభమైన భవనం ప్రస్తుతం రెండంతస్తులకు చేరుకుంది. ప్రారంభ దశలోనే ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు కేవలం హామీలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం? లేక సహకారం?**

కూకట్ పల్లి జోన్ కు చెందిన ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాలా పరిధిలో నిర్మాణం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ప్రతి సారి "పరిశీలిస్తాం, నోటీసులు ఇస్తాం" అనే సమాధానాల కే పరిమితమవుతూ, నిర్మాణాన్ని అడ్డుకునే చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**ప్రచారానికే పరిమితమా 'హైడ్రా'?**

చెరువులు, నాలాల పరిరక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకుంటున్న హైడ్రా అధికారులు, షిరిడి నగర్‌లో జరుగుతున్న ఈ ఆక్రమణపై ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిర్మాణం పునాదుల దశలోనే ఫిర్యాదులు వచ్చినప్పటికీ, వాటిపై స్పందన లేకపోవడం అధికార యంత్రాంగంపై విమర్శలకు దారితీస్తోంది.

**'మార్కింగ్' పేరుతో నాటకం?**

నాలా పరిమితులను నిర్ణయించాల్సిన ఇరిగేషన్ శాఖ, కేవలం మార్కింగ్ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బఫర్ జోన్‌లో నిర్మాణం కొనసాగుతున్నా పట్టించుకోకపోవడం వల్ల నాలాల వెడల్పు తగ్గి, వర్షాకాలంలో వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**చర్యలపై ప్రజల డిమాండ్**

ఈ నేపథ్యంలో, అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించడంతో పాటు, దీనికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

**ఘాటు ప్రశ్నలు:**

చిన్న ఇళ్లపై కఠినంగా వ్యవహరించే హైడ్రా అధికారులు, భారీ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారు?
రెండంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు కనిపించలేదా?
నాలా ఆక్రమణల పై ఇరిగేషన్ శాఖ ఎందుకు స్పందించడం లేదు?
ప్రస్తుతం ఈ వ్యవహారం పై ప్రభుత్వం, హైడ్రా అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో నాలాలే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలి

- **జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 08:**




ఇబ్రహీంపట్నం మండలం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి6నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్యఅవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్యశాఖ మహిళా మ రియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆ వరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వదినోత్సవం కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ సి.నారాయణ రెడ్డిముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లా డుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని కానీ మారు తున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సు లో నే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు నేటి సమాజంలో సంపదకన్నా ఆరోగ్యమేము ఖ్యమ ని ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్త లుసరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వ ర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలు రంగా రెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు.ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలనుప్రోత్సహించాలని శిశు మర ణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఒ క మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు అదేవిధంగా రాష్ట్ర జిల్లాలో నే కాకుండా గ్రామీణ ప్రాం తాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాల ని ఆశాకార్యకర్తలకు ఏఎన్ఎంలకు సూచించారు అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అం ద చేశారు ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖక్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్ పివి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు ముఖ్యం గామహిళలు ఆరోగ్యాన్ని రక్షి స్తుందని9 నుండి14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు ఈ టీకా పూర్తిగా సురక్షిత మైనదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని. జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ఉచితంగా ఈవ్యాక్సిన్ అందుబాటు లో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశా న్నివినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవా నంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని జిల్లాలో మాతృమరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని హెచ్ పివి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారె డ్డి జిల్లా డాక్టర్ లలితాదేవి తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిడి డి ఆర్ డి ఓ డీపీఓ శ్రీలత ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న.వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీని వాసులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వర్షిత్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**పీర్జాదిగూడ వెలుతురు ఏప్రిల్ 08:**

10వ డివిజన్ పీర్జాదిగూడ మాభవాని కాలనీకి చెందిన పుల్కం వర్షిత్ కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు తుంగతుర్తి రవి వారి ఆఫీస్ లో పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో ఈ చెక్కు మంజూరైందని. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 08:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బుధవారం 125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ బస్తీతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కైసర్ నగర్లో నూతనంగా నిర్మించిన రోడ్డును పరిశీలించడంతో పాటు స్థానికంగా నెలకొన్న మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సరఫరా లాంటి సమస్యలను స్థానికులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుధవారం కైసర్ నగర్తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో పర్యటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ....
ప్రైవేట్ అపార్ట్మెంట్లకు దీటుగా సకల సౌకర్యాలను కల్పిస్తూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత నాయకులు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని అందులో భాగంగా ఇప్పటికే సేవరేజ్ మేనేజ్మెంట్ సమస్యతో పాటు వీధి దీపాల నిర్వహణ సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి చేస్తానన్నారు. మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గతంలో మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కైసర్ నగర్ బాచుపల్లి లింక్ రోడ్డును ఏర్పాటు చేయడంతో పాటు కైసర్ నగర్ బస్తిని అభివృద్ధి పరిచామని, అభివృద్ధిలో భాగంగా నేడు కైసర్ నగర్ బస్తీ రోడ్డును నిర్మించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కైసర్ నగర్ తో పాటు కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, 2 బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వేణు, ముఖ్య సలహాదారులు షేక్ సాజిద్ చౌష్, ఎండి.ఆతిక్ రెహ్మాన్, బ్రహ్మానాయుడు, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సయ్యద్ షఫీ, కోశాధికారి ఎస్. ఏ.ఖయుమ్, స్థానిక నాయకులు పరుశ శ్రీనివాస్ యాదవ్, విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, తారా సింగ్, సాయిబాబా, మామి, అజయ్ గుప్తా, నయీమ్, మసూద్, నవీన్, తురియా నాయక్, కిషోర్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సురేష్, చిన్నా బాబు, నగేష్, చిన్నా, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్, ఆసిఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పై నిత్యం పోరాడేది సిపిఐ పార్టీ

- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి )ఏప్రిల్ 08:**




ఇంటింటికి సిపిఐ కార్యక్రమం సందర్భంగా నాలుగవ రోజు జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ లో ఇంటింటికి తిరిగి సిపిఐ చేసిన పోరాటాలను తెలుపుతూ ప్రజలకు కరపత్రాలను పంచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైసమ్మ నగర్,అంజయ్య నగర్లో మంచి నీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలో నే బోర్ వెయ్యించి నీటిని సరఫరా చేసి నీటి ఇబ్బంది ని తీర్చింది సిపిఐ పార్టీ అని అన్నారు. అన్ని విధుల్లో విధి దీపాలను,రోడ్లను వెయ్యించామని అన్నారు. పాత ప్రజలందరికి నేటికీ సిపిఐ పార్టీ అంటే అభిమానమని,ఏ పార్టీలో ఉన్నపటికీ గూడు ను కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపుతూ,సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అలాంటి పార్టీ అధికారంలోకి వస్తే చూడాలని ఉందని తెలపడం సిపిఐ నాయకులకు స్ఫూర్తి కల్గిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను ,సమస్యలను నెరవేర్చడానికి సిపిఐ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,మల్లేశ్వ,మహేందర్,వెంకటేష్,సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య, నర్సయ్య, వీరాస్వామి,రాజు,సామెల్,యాదగిరి,కృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు లో మునిగిన ఆల్విన్ కాలనీ పై బీజేపీ నాయకుల ఆగ్రహం..

- **వందల కోట్ల అభివృద్ధి ఎక్కడ?.. కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి ఏప్రిల్ 8 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ ను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ప్రజాప్రతినిధులు చెప్పుకోవడం సిగ్గుచేటని అభివృద్ధి కేవలం అంకెలలోనే కనిపిస్తోందే తప్ప ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాలేదని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆరోపించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బుధవారం బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లమ్మ బండ నుండి జన్మభూమి కాలనీ వరకు ఉన్న ప్రధాన రహదారిపై మురుగు నీరు తరచూ పొంగిపొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి నేతృత్వంలో కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అక్కడే నిరసన తెలియజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రతిరోజూ ఏదో ఒక కాలనీలో సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రజలు వాటితోనే ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు తమ బాధ్యతను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, మురుగు వాసనతో ఇబ్బంది పడుతూ రహదారులపై ప్రయాణిస్తున్న ప్రజలకు త్వరితగతిన ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర నాయకులు కేశవరావు, రామరాజు, జిల్లా నాయకులు మణిభూషణ్, నర్సింగ్ యాదవ్, రఘు, రాజు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వినోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన జిల్లా గణేష్ నేత..



**కూకట్ పల్లి ఏప్రిల్ 8 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసీనగర్ నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మీసాల యోగేశ్వరి కుటుంబానికి చెందిన మీసాల రవి కనిష్ఠ కుమార్తె దీపిక వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గణేష్ నేతను ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన జిల్లా గణేష్ నేత కూకట్పల్లిలోని హోటల్ అభినందన్ గ్రాండ్‌లో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమానికి హాజరై నవదంపతులు దీపిక-సుబ్బారెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తులసీనగర్ నివాసులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు

- **ఎంతో అవసరము:కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .**
- **సుచిత్రలో ఏర్పాటు చేసిన**
- **మహిళ శక్తి క్యాంటీన్ .**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)ఏప్రిల్ 08:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను మంతన్న చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, మహిళా సాధికారత దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, మహిళా స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయబడింది తెలిపారు .
ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు ఖైరతాబాద్ డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ గారు హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన మహిళలకు డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ఖైరతాబాద్ మహిళా కమిటీలో పదవులు ఇచ్చి వారికి పత్రాలను ఇవ్వడం జరిగింది.

## మొగలితోగు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ పంపిణీ



- డాక్టర్ సారంగపాణి సేవలు ఆదర్శనీయం
- కరకగూడెం ఎంఈఓ గడ్డం మంజుల-
- జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్

వెలుతురు భద్రాద్రి కొత్తగూడెం/ మణుగూరు ఏప్రిల్ 08:

కరకగూడెం మండలం మొగలితోగు ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సారంగపాణి అందించిన స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరకగూడెం మండల ఎంఈఓ గడ్డం మంజుల మాట్లాడుతూ కరకగూడెం మండలం లాంటి ఏజెన్సీ ప్రాంతాలను ఎంచుకొని విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూనతా భావాన్ని తొలగించి, ఆత్మగౌరవాన్ని పెంపొందేలా, చదువు పట్ల ఇష్టాన్ని పెంచేలా, విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ అందజేయడం అభినందనీయం అన్నారు. జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ డాక్టర్ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ డాక్టర్ సారంగపాణి తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగారని , సమాజానికి భావిభారత నిర్మాతలైన ఈ విద్యార్థులను తీర్చిదిద్దగలిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. పద్మాపురం గ్రామ సర్పంచ్ తోలం రమేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ పానసారంగపాని సేవలు అభినందనీయమని పాఠశాల అభివృద్ధికి తన వంతు, సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పటాని యాకూబ్ ఖాన్, రేగళ్ల టీచర్ టి.సుజాత, వసంత, రామస్వామి, రవీందర్, అంగన్వాడీ టీచర్, అత్యధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు నెలలు కీలకం, తాగునీటి సరఫరాలో అంతరాయం ఉండకూడదు – మంత్రి సీతక్క

- ఉపాధి వేతనాల బకాయిలను కేంద్రం విడుదల చేయాలని డిమాండ్
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సమీక్షా సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

వేసవి నేపథ్యంలో వచ్చే రెండు, మూడు నెలలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ జల సరఫరా శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరానికి తగ్గట్టుగా వినియోగించేలా అవగాహన పెంచాలని సూచించారు.

రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం (MGNREGS) అమలు, ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలు అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి నీటి కేటాయింపులు కొనసాగుతున్నందున ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు లేవని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సింగూర్, శ్రీశైలం వంటి జలాశయాల్లో తాగునీటి నిల్వలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రతి రోజు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా సోర్స్ పాయింట్లలో కొరత తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలు, సరఫరా లోపాలను త్వరితగతిన సరిదిద్దాలని సూచించారు. 1916 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించాలని, ప్రజల్లో ఈ సేవపై మరింత అవగాహన కల్పించాలని చెప్పారు. నీటి మౌలిక వసతులపై సమగ్ర డేటాను సేకరించి, భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడే విధంగా రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు.

వేసవి ప్రత్యేక చర్యల్లో భాగంగా హ్యాండ్‌పంపులు, మోటార్లు, పైప్‌లైన్‌ల మరమ్మతులు చేపట్టడం, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఉపాధి హామీ పథకంపై సమీక్షిస్తూ, అటవి, దూర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు నమోదు కష్టంగా మారిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిబంధనలను సడలించాల్సిందిగా కేంద్రానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. గత మూడు నెలలుగా వేతనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పెండింగ్ చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉపాధి కల్పనలో దేశంలో రెండో స్థానంలో ఉండటం గర్వకారణమని, రోజుకు మూడు లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. పనిదినాలను పెంచేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలుపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో పెసా పరిధిలో ఉన్న 1,289 గ్రామ పంచాయతీలలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను రక్షించడంలో పెసా చట్టం కీలకమని, ఇసుక, అటవీ వనరుల వినియోగంపై నిర్ణయాధికారం గ్రామ సభలకే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పెంచాలని, జిల్లా కోఆర్డినేటర్లు, గ్రామ సభ మోబిలైజర్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

మిషన్ భగీరథ, ఉపాధి హామీ, పెసా అమలు కార్యక్రమాలు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# సైబరాబాద్ పోలీస్ సహకార సంస్థ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం

- నిర్వహించిన సైబరాబాద్ సీపీ

సైబరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం బుధవారం రోజున కమిషనరేట్ ఆడిటోరియంలో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్, అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ స్వాగతోపన్యాసం ఇస్తూ ఇట్టి సొసైటీ 1951 వ సంవత్సరం లో హైదరాబాద్ రూరల్ జిల్లా నందు ఏర్పాటు చేసారని, 10 రూపాయలతో మొదలుకొని దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 100 కోట్ల టర్నోవర్ కు చేరినది అని తెలిపారు.

ఉపాధ్యక్షులు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు మరియు సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. అలాగే చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు.



సిపిసిసిఎస్ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్ మాట్లాడుతూ, సైబరాబాద్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సిపిసిసిఎస్ (CPCCS) పనితీరును ప్రశంసిస్తూ, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు మరియు ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. సొసైటీకి వచ్చిన ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకుంటామని, ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో కోశాధికారి జి. మల్లేష్ గారు ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి గారు హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ 1 రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలి


- గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

సానుకూలంగా స్పందించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని ఈరోజు గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని అగ్రకులాల వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు సానుకూలంగా స్పందిస్తూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం పైగా మున్సిపల్ కౌన్సిలర్లను మరియు చైర్మన్ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తెలిపారు. త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్, ఏకుల లక్ష్మి అమృతం, కుర్మటి రాకేష్

కిన్నెర ప్రభు, నక్క శ్రీశైలం యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

తెలంగాణ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తోందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో బుధవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంపై కోట్లాది రూపాయలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి ఖర్చు పెట్టిందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లింపు, రైతు బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ను ఏర్పాటు చేసి అన్నదాతల అభ్యున్నతి కోసం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ధరణిని అడ్డం పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ముప్పు తిప్పలు పెడితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చి రైతులకు అండగా నిలబడి గ్రామ సభలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం టిపిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకంలో సమన్వయం, ప్రణాళికలతో ముందుకు సాగుతూ అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

## జవహర్ నగర్ లో పిల్లల విద్యా, ఆరోగ్యం కోసం పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలి..

- ఆయా బస్తీలకు దగ్గరలో స్కూళ్లు ఏర్పాటు చేయాలి బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్

జవహార్ నగర్ వెలుతురు ఏప్రిల్ 08:

మేడ్చల్ జిల్లా జవహార్ నగర్ డంపింగ్ యార్డు బస్తీల్లోని పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు పిల్లందరికీ అందుబాటులో ఉండే విధంగా విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆయా బస్తీలకు దగ్గరలో స్కూళ్లు ఏర్పాటు చేయాలనీ అందుకు ప్రభుత్వ అధికారులు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రే విద్యాశాఖను నిర్వహిస్తున్నందున జవహర్ నగర్ డంపింగ్ యార్డు బస్తీల్లోని సమస్యలపై విద్యాశాఖకు తగు ఆదేశాలు ఇవ్వాలని అక్కడ అవసరమైన మేరకు ఎల్ కేజీ టు ఇంటర్మీడియట్ వరకు స్కూలు నిర్మించాలని కోరుతున్నాం.

జవహర్ నగర్ బస్తీల్లో వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి వారికి ఈ వేసవిలో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలనీ, క్యాంపుకు హాజరయ్యే పిల్లలందరికీ ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం పెట్టాలని వారిని వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఆయా తరగతులకు సరిపోయే విధంగా సంసిద్ధులను చేయాలని అందుకు కార్మిక, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసేలా ముఖ్యమంత్రి మరియు మేడ్చల్ కలెక్టర్ గారు చొరవ చూపాలని కోరుతూ వారికి లేఖలు కూడా వ్రాయడం జరిగిందని బాలల హక్కుల సంక్షేమ సంఘం తెలిపింది. ఇంకా మిగతా విభాగాలైన స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ తదితర

అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు, మన పిల్లలే అనే ఆలోచనతో పనిచేస్తూ జవహర్ నగర్ ప్రాంతంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించుటకు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు బస్తీల్లో పిల్లలు చాలా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నారని వెంటనే జిల్లా యంత్రాంగం కృషిచేయాల్సిన అవసరం ఉంది.

అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ బస్తీల్లో వందలాది మంది పిల్లలు వారికి దగ్గరలో స్కూళ్లు లేని కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లలేక బడిబయట ఉంటూ బాలకార్మికులుగా ఉన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని అసాంఘిక శక్తుల చేతుల్లో పిల్లలు దుర్వ్యసనాలకు లోనవుతున్నారు. అలాంటి పిల్లలకు మనో వికాస నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉంది. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ బస్తీల్లో ఉన్న విద్యా, ఆరోగ్య సౌకర్యాల లేమిని తులసీ చందు తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా బట్టబయలు చేస్తూ ప్రపంచానికి తెలియచేయడం జరిగింది.

కావున యుద్ధప్రాతిపదికన అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. ఆధార్, బర్త్, క్యాస్ట్ సర్టిఫికేట్లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని, బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని మేడ్చల్ జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించుటకు కృషిచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.





## గోర్ బంజారా సమస్యలను పరిష్కరించేందుకు

- కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలి
- తెలంగాణ రాష్ట్రీయ గోర్ సేనా డిమాండ్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

గోర్ బంజారా సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని తెలంగాణ రాష్ట్రీయ గోర్ సేనా డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోర్ సేనా ప్రెసిడెంట్ ధనావత్ రాందాస్ మాట్లాడుతూ.. పేద వలస వెళ్ళే బంజారా కుటుంబాల పిల్లల కోసం దేశవ్యాప్తంగా కేంద్ర నివాస పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. బంజారా సమాజానికి ఏకైక ఆధ్యాత్మిక గురువైన "సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి" ను అధికారికంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కర్ణాటక తండా అభివృద్ధి సంస్థ తరహాలో "కేంద్ర తండా అభివృద్ధి సంస్థ"ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. బంజారా (గోర్) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజు నాయక్, సభ్యులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా పోలీసులు కనుగొనలేకపోయిన స్కూటి

- ఒక ట్రాఫిక్ కెమెరా ఒక్క ఫోటోలోనే పట్టేసింది.

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

హైదరాబాద్‌లో హబీబ్‌నగర్ ప్రాంతంలో ఓ వ్యక్తి స్కూటి మూడు నెలల క్రితం దొంగిలించబడింది. వెంటనే అతను పోలీస్ స్టేషన్‌కు వెళ్లి FIR నమోదు చేశాడు. మొదట్లో పోలీసులు త్వరగా కనుగొంటారని ఆశపడ్డాడు.

రోజులు గడిచాయి, వారాలు గడిచాయి, నెలలు కూడా పూర్తయ్యాయి. కానీ పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. చివరకు తన స్కూటి ఇక దొరకదేమో అని అతను ఆశలు వదులుకున్నాడు

అయితే నిన్న అతనికి అనుకోని సంఘటన ఎదురైంది. అతని ఫోన్ కి ట్రాఫిక్ చలాన్ మెసేజ్ వచ్చింది. మూడు నెలలుగా తన స్కూటి తన దగ్గరే లేకపోతే, చలాన్ ఎలా వచ్చిందని అతను ఆశ్చర్యపోయాడు.

అనుమానం వచ్చి చలాన్ వివరాలు తెరిచి చూసాడు. అందులో ఉన్న ఫోటో చూసినప్పుడు అతనికి షాక్ తగిలింది. అతని దొంగిలించిన స్కూటి రోడ్డుపై ఇంకా తిరుగుతుంది ఇంకా ఆ స్కూటి నడిపిస్తున్న వ్యక్తి ముఖం కూడా స్పష్టంగా కెమెరాలో కనిపిస్తోంది.

అంటే మూడు నెలలుగా పోలీసులు కనుగొనలేకపోయిన స్కూటి ఒక ట్రాఫిక్ కెమెరా ఒక్క ఫోటోలోనే పట్టేసింది. స్కూటి మాత్రమే కాదు, వ్యక్తి ముఖాన్ని కూడా స్పష్టంగా చూపించింది



పోలీసులు స్కూటిని వ్యక్తిని వెతికే పని కొనసాగిస్తున్నారు .

## ఇంద్రపాలనగరం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు, సురక్షిత మాతృత్వం కార్యక్రమం



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 08:

గ్రామం ఇంద్రపాల నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది హెల్త్ వీక్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు లకు సురక్షిత మాతృత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎంఎల్ హెచ్ పి జ్యోతి, ఎంఎల్ హెచ్ పి అరుంధతి, ఎంఎల్ హెచ్ పి సునీత, ఆశ వర్కర్ లు బాలమణి, వరమ్మ, శ్యామల, వసంత, సీనియర్ నాయకులు మందడి విధ్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి, గోళ్లేపల్లి యాదయ్య, గర్దాస్ వెంకటేష్, మంటి బిక్షం, మేకల నరేందర్,బట్టు రాము, కోలుకుల పల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి .



- ముున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న.

మోత్కూర్, ఏప్రిల్ 8,(వెలుతురు న్యూస్ ):

మోత్కూరు మున్సిపాలిటీలోని 11వ ,12 వ వార్డ్ ఆఫీసుల యందు బుధవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేషనల్ సేఫ్ మదర్ హుడ్ డే (జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం) కార్యక్రమాన్ని జరిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింత లకు వారు చేయించుకోవాల్సిన పరీక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం ,కుటుంబ నియంత్రణ, నార్మల్ డెలివరీ యొక్క ఆవశ్యకత పలు విషయాల గురించి అవగాహన కల్పించారు . వారికి ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోత్కూరు మునిసిపల్ చైర్మన్ శ్రీమతి గడ్డం స్వప్న గారు పాల్గొని మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న , 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న , 12వ వార్డు కౌన్సిలర్ మెంట రమ , మునిసిపల్ కమిషనర్ శ్రీ సతీష్ , CDPO శ్రీ యామిని , పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ , అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, సి.హెచ్.ఓ. దేవకి , పి.హెచ్.ఎన్ సబిత, ఏఎన్ఎంలు సైదమ్మ రేణుక పర్వీన్, MPHA వెంకన్న, సంబంధిత అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.
ఇదేవిధంగా ఈ కార్యక్రమాన్ని సబ్ సెంటర్ స్థాయిలో సంబంధిత గ్రామాలలో నిర్వహించుకోవడం జరిగింది.

## ప్రమాదకరంగా ఉన్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయ్యాలి



- బొల్లు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు

మోత్కూర్, ఏప్రిల్ 08,(వెలుతురు న్యూస్ ):

మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. బుధవారం రోజున పార్టీ పిలుపు మేరకు సమస్యలపై పోరుబాటలో భాగంగా రాగిభావి గ్రామంలో సమస్యలను పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ..... దత్తప్పగూడెం నుండి రాగిభావికి వెళ్లే దారికి పక్కన మరియు రాగిబావి నుండి ముషీపట్ల గ్రామానికి వెళ్లే దారికి పక్కన మనుషులకు తాకే విధంగా ప్రమాదకరంగా ఉన్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయ్యాలని లేకుంటే జరిగే ప్రమాదాలకు సంబందించిన అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు . గ్రామంలో గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం చెయ్యాలని, అన్ని వార్డులలో మురికి కాల్వలు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులను ప్రభుత్వం వివక్షత చూపించకుండా మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ పౌండేషన్ ఆర్థిక సహాయం

గుండాల ఏప్రిల్ 8(వెలుతురు):



మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ముందుకు వెళుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ గుండాల మండలలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన దార లక్ష్మి కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ బాబు చేతుల మీదుగా 5016 రూపాయల ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో పాచిల్ల ఉప సర్పంచ్ పందుల రమేష్, ఫౌండేషన్ వైస్ చైర్మన్ బత్తిని భరత్, ప్రధాన కార్యదర్శి రాము, గొల్లపల్లి సురేష్, అల్వాల రాజు, అల్వాల నాగన్న, మల్లెపాక మహేష్, అనపర్తి రవి, సూరారం విక్రమ్, బాకీ పరుశరాములు, మందుల రాజు, కందుకూరి చందు , మల్లెపాక మదన్ మోహన్,తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 08:






యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు.బుధవారం మంత్రి నల్గొండ జిల్లా ,నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక ఇదివరకే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.
అనంతరం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉన్నట్లు నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి కనగల్ మండల కేంద్రంలో అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6,జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండాకాలమైనందున ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు,తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు.

**అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ రెవెన్యూ అధికారులందరూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ హమాలీలు, ఇతర సదుపాయాల సౌకర్యాల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎక్కడ ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ధాన్యం కొనుహులుకై జిల్లాలో ఐకెపి , పిఎసిఎస్ లద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, నల్గొండ ,మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో కూడా ధాన్యం కొనుగోలు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ముందే టాగింగ్ చేయడం జరిగిందని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. ఐకెపి మహిళా సంఘాలకు ధాన్యం నిల్వ ఉంచేందుకు 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాముల ను నిర్మిస్తామని అన్నారు .జిల్లాలో ఏఎమ్ఆర్పి కాల్వల ద్వారా ధాన్యం అత్యధికంగా పండించడం జరుగుతున్నదని ,ఎస్ఎల్బీసీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఎంఆర్పి కాలువల లైనింగును చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయిలో కాలువలకు నీరు వస్తే కనగల్ చెరువును నింపుతామని, అధికారులు, మిల్లర్లు రైతులకు సహకరించాలని, ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టవద్దని, వారం రోజులపాటు రాత్రి, పగలు అందరూ కష్టపడి పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అన్నారు .జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు.
అనంతరం మంత్రి కనగల్ మండలం జి.ఎడవల్లి, కురంపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.
ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## ఘనంగా ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలు

నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 08:





నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో జిల్లా నూతన అధ్యక్షుడు, కార్యదర్శులుగా నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్ లను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మొత్తం 32 మంది జిల్లా కమిటీ సభ్యలను ఎన్నుకోగా, 13 మందితో జిల్లా కార్యదర్శి వర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. కార్యదర్శి వర్గంలో ఆమనగంటి ఐలయ్య, మాద సైదులు, చింతల విజయ, పల్ల ప్రసాద్, పుట్టల సైదులు, చిలుకూరి బిక్షం, వల్లూరి శ్రీశైలం, మేడి అంజమ్మ, కమలాపురం సుమలత తదితరులు చోటు దక్కించుకున్నారు.
ఈ మహాసభల్లో కళాకారుల సంక్షేమం కోసం పలు కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మినీ రవీంద్రభారతి ఏర్పాటు చేయాలని, జానపద కళాకారులకు పెన్షన్లు, బస్సు పాసులు, రైలు పాసులు కల్పించాలని కోరారు. అలాగే అన్ని ప్రభుత్వ పథకాలు కళాకారులకు వర్తింపజేసి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులను గుర్తించి వారికి వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తీర్మానించారు.
ఇక ప్రజానాట్యమండలి కార్యకలాపాలను కొత్త ప్రాంతాలకు, కొత్త తరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మండల, గ్రామ స్థాయి కమిటీలను బలోపేతం చేయడం, కొత్త కార్యకర్తలను గుర్తించి శిక్షణ ఇవ్వడం, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడం వంటి అంశాలపై దృష్టి సారించారు. అలాగే జానపద కళారూపాల పరిరక్షణ, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
జిల్లా కమిటీ సభ్యులుగా పోలేని నగేష్, దండు శంకర్, జిట్ట స్వామి, పందిరి దేవదానం, చిట్టిపాక విజయంధర్, పోలె రమణ, మొగిలి మాధవి, అరుణ జ్యోతి, గోగు అంజయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాగిబావి గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మోత్కూర్,ఏప్రిల్ 08,(వెలుతురు న్యూస్):



రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాగిబావి గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ ఉప సర్పంచ్ పానుగుల లక్ష్మి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. పుల్లాయిగూడెం , ముషీపట్ల ఐకేపీ కేంద్రాలు లేదా మోత్కూర్ మార్కెట్ కు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయని చెప్పారు. అక్కడ కూడా రోజుల తరబడి ఎదురుచూడాల్సి రావడం రైతులకు మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఆ ప్రయోజనం అందుకోలేక చాలామంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీకి చెందిన మండల నాయకులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ, ఎన్నం జయమ్మ, యాదమ్మ, జక్కుల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట గ్రామపంచాయతీ కాంప్లెక్స్ దుకాణాలు సీజ్



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 08:

స్థానిక పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో గల గ్రామపంచాయతీ కాంప్లెక్స్ మడిగలను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది సీజ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని. గ్రామ అభివృద్ధి అనేది గ్రామంలో చెల్లించే పన్నుల పైన ఆధారపడి ఉంటుందని తెలిపారు.గత మూడు నాలుగు సంవత్సరాలుగా కాంప్లెక్స్ షాపులకు ఎలాంటి కిరాయిలు చెల్లించకుండా దుకాణదారులు కాలం వెలదీస్తున్నారని,ఇప్పటికీ మూడు,నాలుగు నెలల నుంచి మూడుసార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని అయినా కూడా దుకాణదారుల నుంచి ఎలాంటి స్పందన లేదని అందువల్లనే సీజ్ చేయాల్సి వచ్చిందని.ఇలా గ్రామపంచాయతీకి కిరాయిలు ఎగవేస్తూ ఉంటే గ్రామపంచాయతీ అభివృద్ధికి మరియు గ్రామ అభివృద్ధి పైన దీని ప్రభావం పడుతుందని,తెలియజేశారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆధీనంలో గల కాంప్లెక్స్ కు సంబంధించిన దుకాణదారులు కూడా చాలా కాలం నుంచి బకాయిలు పెండింగ్లో ఉన్నట్టుగా వినికిడి దీనికి సంబంధించి అధికారులు మరి ఏ నిర్ణయం తీసుకుంటారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరియు గెస్ట్ హౌస్ కాంప్లెక్స్ కూడా ఇదే రకమైన నిర్ణయం ఉంటుందా లేదా అన్నది ఒక ఆలోచించదగ్గ విషయం. ఏదేమైనా పట్టణ అభివృద్ధికై పాలకవర్గం మరియు అధికారులు తీసుకునే నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారన్నది కొసమెరుపు.

## సిరిపురం మాజీ ఉపసర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 08:



మండలం సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దాసరి శ్రవణ్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతుని ఇంటి వద్దకు వెళ్లి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి శ్రవణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు అంబటి ఉపేంద్రమ్మ, రవీందర్ రెడ్డి, గర్దాస్ విక్రమ్, పులిపలుపుల వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ నాయకులు బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య. గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, తాళ్ల క్రాంతి కుమార్, చొప్పరి నరసింహ, బొడ్డుపల్లి రాజు, జాల అమరేందర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, నల్ల సైదులు, ఎండి ఆరిఫ్, లక్ష్మయ్య, కృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## పబ్బు బాలమ్మ మృతు దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన

- సర్పంచ్ గర్దాస్ విక్రమ్

రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 08:

గ్రామం ఇంద్రపాలనగరం అకాల మరణం చెందిన పబ్బు బాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మరియు మందడి విధ్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి, రవ్వ నర్సింహా, ఈర్లపల్లి మల్లయ్య, పల్లపు దుర్గయ్య, గర్దాస్ వెంకటేశం, రాధారపు మల్లేశం, పబ్బు నగేష్, గోళ్లేపల్లి యాదయ్య, సింగణబోయిన సత్యనారాయణ, కంబాలపల్లి శ్రీశైలం, ఈర్లపల్లి రమేష్, బోనగిరి వెంకటేష్, జిట్టబోయిన నరేందర్, విబాజ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



- ప్రతీక్ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రి నిర్మాణం
- ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందుబాటులో లేని మందులు వెంటనే అందించేందుకు కృషి
- అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 08:**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని . ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు. చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ , ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనుకోకుండా పట్టణ పి హెచ్ సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అవసరమైతే మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. మాన్యం చెల్క చౌరస్తా సుందరీకరణతో పాటు, విస్తరించి తీర్చిదిద్దడం జరుగుతున్నదని తెలిపారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని రకాల పరీక్షలను సైతం ఇక్కడే చేసుకోవచ్చని, డాక్టర్లు పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం అందించాలని కోరారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యతోపాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు.

డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# మల్లన్న సన్నిధిలో మంత్రి కొండా సురేఖ

**శ్రీశైలం వెలుతురు ఏప్రిల్ 08:**



అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ బుధవారం ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

కూతురు సుస్మిత పటేల్, మనవడు కొండా శ్రేయాన్ష్ మురళీకృష్ణ పటేల్ తో కలిసి అలాయానికి వచ్చిన మంత్రి కుటుంబానికి ఆలయ పూజారులు, అధికారులు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ తమ కూతురు, మనవడితో కలిసి మల్లికార్జున స్వామి వారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేదంపండితులు వేద మంత్రోచ్చారణలతో మంత్రి కుటుంబానికి వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎం శ్రీనివాస రావు

మంత్రి సురేఖ కు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

తమ కూతురుతో కలిసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.

తమ కుటుంబం పై శ్రీ మల్లికార్జున స్వామిభ్రమరాంబ అమ్మవార్ల ఆశీస్సులు సదా వుండాలని, మనవరాలు శ్రేష్ఠ పటేల్, మనవడు శ్రేయాన్ష్ మురళీకృష్ణ పటేల్ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి సురేఖతెలిపారు.

# ఆన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో భాగంగా పోలీసు అధికారులకు ఫైర్ నైపుణ్యత శిక్షణ

- సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ...
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్..





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**

పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కోహీర్ మండలంలోని పైడిగుమ్మల్ గ్రామ పరిధిలో ఉన్న జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు అధికారులు ఆయుధాల వినియోగంలో నైపుణ్యతను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చురుకైన నిర్ణయాలు తీసుకుని, సమర్థంగా స్పందించేందుకు ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఈ శిక్షణలో భాగంగా పోలీసు సిబ్బందికి ఆయుధాల వినియోగంపై సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ కూడా అందించారు. లక్ష్యాన్ని ఖచ్చితంగా చేధించే విధానం, ఆయుధాల భద్రతా నియమాలు, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రవర్తన వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు ఈ శిక్షణలో పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, శిక్షణ ద్వారా తమ సామర్థ్యాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడుతుందని, ప్రజలకు మెరుగైన భద్రతను అందించడంలో ఇది కీలకంగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సిములు ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్

- జర్నలిస్ట్ కాలనీలో ఇంటికి వెళ్లి ఆత్మీయంగా కలిసిన కాంగ్రెస్ నేతలు....
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష....



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:**


సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, సామాజిక కార్యకర్త రాయికోటి నర్సిములు ఇటీవల ఇంటి వద్ద బాత్‌రూమ్‌లో కాలు జారి పడటంతో ఆయన తీవ్రంగా గాయపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తంగా స్పందించి ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించగా,ఆరోగ్యం కొంత మెరుగుపడటంతో ఇటీవల డిశ్చార్జ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఈ విషయం తెలుసుకున్న ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ బుధవారం జహీరాబాద్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఉన్న నర్సిములు నివాసానికి వెళ్లి ఆయనను ఆత్మీయంగా పరామర్శించారు. నర్సిములు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా హన్మంత్ రావు పాటిల్ మాట్లాడుతూ, రాయికోటి నర్సిములు త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగ్రామ్ పాటిల్, దప్పూర్ సంగమేష్, వేణుగోపాల్ రెడ్డి, ఆన్సర్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా నర్సిములు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు.

# మల్కాపూర్ లో భూమి కబ్జా విషయంలో కేసు నమోదు....



FORM No-82. A.P.P.M. Order Nos. 470, 500

FIRST INFORMATION REPORT
(Under section 173 & 176 BNSS)

1. Dist. KNR PS. Kothapally Year: 2026 FIR. No. 173/2026 Date:- 02-04-2026
2. (i) Act: BNS-2023 Sections: 329 (3), 126 (2) r/w 3 (5)
   (ii) Act: -- Sections: --
3. (a) Occurrence of offence day: Date from: 02-04-2026 Date to:
   Time period: -- Time from: 1000 hours Time to:
   (b). Information received at PS: 02-04-2026 Time: 20:30 hrs
   (c) General Diary reference – Vol-I Time: 20:30 hrs
4. Type of information: Written/oral: Written
5. Place of offence: (a) Direction & distance from PS: South-02 KM Beat No: 02
   (b) Sy. No. 106/A, Chinthakunta Village Kothapally Mandal.
   (c) If outside of the PS than the name of concerned PS: --
   District: --
6. Complainant/Informant (a) Name: Pamraj Devidas Rao
   (b) Father/husband's name: s/o P.Govinda Rao
   (c) Date of birth: 68 years, (d) Nationality: Indian-Caste: Brahmin
   (e) Passport No: -- Date of issue: - Place of issue:--
   (f) Occupation: Private employee
   (g) Address: r/o Madhapur, Hyderabad, Cell: 9347497046.
7. Details of known/suspected/unknown accused with full particulars (attach separate sheet if necessary)

Accused

(3) unknown persons.

| Physic features deformities and other details of the suspect: | | | | | |
|---|---|---|---|---|---|
| *Sex | *Date/year of birth | *Build | *Height in Cms | *Complexion | *Identification Marks |
| Deformities peculiarities | *Teeth | *Hair | *Eyes | *Habits(s) | *Dress habits |
| *Languages dialect | *Burn marks | *Leucoderma | PLACE OF Mole | Scar | Tattoo |

These fields will be entered only complainant/informant gives any one or more particulars about the suspect. This will be used only for the purpose of preliminary retrieval to assist I.O.

A database created will subsequently link one suspect in several cases, if any.

A comprehensive and complete data on all fields will again be prepared when any accused is arrested irrespective of previous suspicion.

8. Reasons for delay in reporting by the complainant/informed: No-Delay
9. Particulars of properties stolen/involved (Attach separate sheet, if necessary) --
10. Total value of properties stolen/involved: --

**కొత్తపల్లి వెలుతురు ఏప్రిల్ 08:**

కొత్తపల్లి మండలం చింతకుంట పరిధిలోని సర్వే నంబర్ 106 /ఏ లో గల భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని పి. దేవి దాస్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. చింతకుంట శివారులోని మల్కాపూర్ రోడ్డు పక్కన కలిగిన తన వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు బ్లేడు ట్రాక్టర్ తో భూమిని చదును చేసే ప్రయత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో తమ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించిన కొంతమంది వ్యక్తులే మళ్లీ తన వ్యవసాయ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని , ఈ విషయంలో తగిన న్యాయం చేయాలని ఫిర్యాదు దారుడు దేవిదాస్ రావు పోలీసులను కోరారు.

# యువజన అభివృద్ధి కోసం యూత్ ఆఫీసర్ రాంబాబు ఎంతో కృషి చేశారు..

- జిల్లా యువజన అధికారి రాంబాబు ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్




**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 08:**

కరీంనగర్ జిల్లాలో యువజన అభివృద్ధి , సంక్షేమం కోసం యువజన అధికారి రాంబాబు ఎంతో కృషి చేశారని , అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేసి, యువతలో అవగాహన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించడంతోనే జిల్లాలో యువజన కార్యక్రమాలు మరింత పురోగతి సాధించాయని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్ లోని మై భారత్ కేంద్ర లో జిల్లా యువజన అధికారి రాంబాబు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని పై వ్యాఖ్యలు చేశారు. యువజన అధికారి రాంబాబు జిల్లాలో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ శ్రీనివాస్ చెప్పారు.. రాంబాబు బదిలీ పై బాధ ఉన్నప్పటికీ ,కొత్త స్థానంలో వచ్చేవారు కూడా అదే విధంగా సేవలందించి మరింత విజయాలు కరీంనగర్ యువజన విభాగానికి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ మాట్లాడుతూ సేవా భావంతో,కృషి తో యువతను ముందుకు నడిపించాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ ప్రోగ్రాం అధికారి బి రవీందర్, కార్పొరేటర్ చంద్ర, కార్పొరేటర్ గాజా రమ శివరాం, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, ముతునూరి హరీష్,తొర్తి శ్రీనివాస్,స్వామి,విష్ణు వర్ధన్,తాడూరిశివకృష్ణ,అశోక్,లక్ష్మీపతి,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు 08:**



గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు.

అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు HPV అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డి ఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హే చ్ ఓ డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిలా మెట్రోలో మంత్రి జూపల్లి ప్రయాణం



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 8:**

పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నగరంలో సామాన్య ప్రయాణికుడిలా మెట్రో రైలులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రోటోకాల్స్ కు భిన్నంగా ఆయన అత్యంత సాదాసీదాగా మెట్రో ఎక్కారు. నగరంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం ఆయన ఎర్రమంజిల్ స్టేషన్ నుంచి మియాపూర్ వరకు మెట్రోలో వెళ్లారు.

స్టేషన్ కు చేరుకున్న మంత్రి స్వయంగా టికెట్ తీసుకుని ప్లాట్‌ఫాంపైకి వెళ్లారు. రైలులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, మంత్రి సీటు కోసం ప్రయత్నించకుండా తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే ప్రయాణించారు. ఈ క్రమంలో తోటి ప్రయాణికులతో ఆయన ముచ్చటించారు. మెట్రో ప్రయాణంలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

మంత్రిని తమ మధ్య చూసిన ప్రయాణికులు తొలుత ఆశ్చర్యపోయినా, ఆయన పలకరింపుతో ఉత్సాహంగా మాట్లాడారు. పలువురు ప్రయాణికులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపగా, మంత్రి ఎంతో ఓపికగా వారితో ఫొటోలు దిగారు. ట్రాఫిక్ చిక్కులు లేకుండా గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవడానికి మెట్రో ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా మంత్రి అభిప్రాయపడ్డారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు ఏసీబీ కి చిక్కాడు

**మహబూబాబాద్,ఏప్రిల్ 8 వెలుతురు**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గూడూరు ఇన్చార్జ్ ఎంఈవో రవికుమార్ బుధవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఓ పని నిమిత్తం బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు మండలపరిధిలోని రవీందర్ అనే రెటైర్డ ఉద్యోగి బెనిఫిట్స్ చెల్లించడానికి 45 వేల రూపాయలు ఎంఈఓ రవికుమార్ డిమాండ్ చేయగా,సదరు ఉపాద్యాయుడు ఏసీబీ ని ఆశ్రయించాడు.మహబూబాబాద్ ఏసీబీ డిఎస్పి ఆనంద్ నేతృత్వంలో బృందం లంచం తీసుకుంటుండగా రవికుమార్ ను రెడ్హ్యాండెడ్ గా పట్టుకుంది.రవికుమార్ తో పాటు మరో ఉద్యోగిని చంద్రమౌళి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నట్టు ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు.

# ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

## ! ఏపీవో వీరప్ప



**వెలుతురుకొండాపూర్, ఏప్రిల్ 8:**

ఉపాధి పనిలో జాగ్రత్తలు పాటించాలని ఏపీవో వీరప్ప కూలీలకు సూచించారు. బుధవారం గొల్లపల్లి ఉపాధి పనులను పరిశీలించారు. రైతులకు ఉపాధి హామీలో అనేక వ్యవసాయ అభివృద్ధి పాడి పరిశ్రమల పనులకు అవకాశం ఉందన్నారు.కూలీలు చేసే ప్రదేశం జియో ట్యాగ్ ఆన్లైన్ నమోదు, కొలతల ఆధారంగా చెల్లింపులు ఉంటాయన్నారు. అవసరమైనన్ని త్రాగునీటిని అందుబాటులో ఉంచి, పనులు జరుగుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై కూలీలకు వివరించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పనులను హాజరై ఉష్ణోగ్రతలు పెరుగకముందే ఇంటికి చేరేలా, కూలీలను పెంచేందుకు ప్రణాళికలు ఉంచాలని, సీనియర్ మేట్ మాణిక్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమల సీఎస్ ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికే కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినతి

## నిధులు కేటాయించకపోతే ప్రజా ఉద్యమం హెచ్చరిక



**రామచంద్రపురం, ఏప్రిల్ 8 వెలుతురు:**

పటాన్చెరు నియోజకవర్గంలోని పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు.పటాన్చెరు నియోజకవర్గంలో బల్క్ డ్రగ్స్, కెమికల్ పరిశ్రమలు అధికంగా ఉండటంతో కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను స్థానికంగా అభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉండగా, ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు.గత రెండున్నర సంవత్సరాలుగా సీఎస్ఆర్ నిధులు అందకపోవడంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు అత్యవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సీఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.

# అస్సాం ముఖ్యమంత్రి ఖర్గేకు క్షమాపణలు చెప్పాలి



**రామచంద్రపురం, ఏప్రిల్ 8 వెలుతురు**

ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ చేసిన వ్యాఖ్యలను సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.బుధవారం పటాన్చెరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో నిరుద్యోగం, రైతాంగం, కార్మిక సమస్యలపై మల్లికార్జున ఖర్గే నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. అలాంటి జాతీయ నాయకుడిపై అస్సాం ముఖ్యమంత్రి అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు.ఖర్గేపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, మతిన్, అక్షయ్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి

- **సోషల్ సబ్జెక్టుపై పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ విద్యా బోధన.**
- **ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పర్యటన.**
- **పాఠ్యాంశాలపై విద్యార్థులచే చదివించి, సామర్థ్యాల పెంపు.**



**రామాయంపేట, ఏప్రిల్ 8 వెలుతురు**

పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం మెదక్ జిల్లాలోని రామాయంపేట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అందిస్తోన్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అవుతుందో.. లేదో.. పర్యవేక్షించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రధానంగా గుడ్ల నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు.పాఠశాల పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అదే విధంగా ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు బోధన చేశారు. ఈనెల 12వ తారీకు పదవ తరగతి సోషల్ ఎగ్జామ్ ఉన్న కారణంగా సోషల్ సబ్జెక్టు పై అక్షాంశాలు ,రేఖాంశాలు నిశితంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభ విధానాల ద్వారా కలెక్టర్ బోధించారు.విద్యార్థులతో ప్రత్యక్షంగా కలెక్టర్ మాట్లాడి, పాఠ్యాంశాలను చదివించి, అందులోని ప్రశ్నలు అడు గుతూ, వారి బోధన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ మేరకు చదువుపై ఆసక్తి పెంచుకు నేలా ప్రోత్సహించారు.అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి,. పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలని, కంటినిండా నిద్ర పోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో రామాయంపేట తాసిల్దార్ రజని , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# జోగిపేటలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మె

- **విధుల బహిష్కరణతో ఇబ్బందులు**
- **రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి మద్దతు**

**అందోలు ఏప్రిల్ 08,వెలుతురు:**

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారము జోగిపేట్ డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరవదిక సమ్మే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ఎస్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లా నాయకులు దుర్గ్యా నాయక్ , డివిజన్ చైర్మన్ రంజిత్, కార్మిక సంఘ నాయకులు నాగరాజు, జోగినాథ్,రాజేందర్, సాయిలు, పవన్, మల్లేశం, సుదాకర్, హరికష్ణ, సురేష్, వాసిం, ముఖ్తర్ పాషలు పాల్గొన్నారు. రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి విద్యుత్ కార్మికుల సమ్మెకు బుధవారం మద్దతు పలికిన అనంతరం మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నారాయణఖేడ్, జోగిపేట సబ్డివిజన్లకు చెందిన 230 ఆర్టిజన్ కార్మికులతో పాటు ట్రాన్స్కో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **కంసాన్పల్లి గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్**

**అందోలు,ఏప్రిల్ 08, వెలుతురు:**

పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామ సర్పంచ్ తెనుగు సునీత మహిపాల్ అన్నారు. బుధవారం గ్రామానికి చెందిన ఆశం లక్ష్మి రవి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెనుగు ప్రవీణ్, పార్టీ నాయకులు కృష్ణ, బాలయ్య, వీరేశం, బాలరాజ్, వార్డు మెంబర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ కార్యాలయంపై విజిలెన్స్ తనిఖీలు

**అమీన్పూర్: ఏప్రిల్ 08 వెలుతురు**

అమీన్పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో జరుగుతున్న పలు అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. కార్యాలయంలోని పలు విభాగాలకు చెందిన కీలక రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. జీహెచ్ఎంసీ సర్కిల్కు సంబందించిన అధికారులతో పాటు ఇతర సిబ్బందిని అధికారులు ప్రశ్నించి, కార్యాలయ పనితీరు, అనుమతుల ప్రక్రియపై వివరాలు సేకరించినట్టు సామచారం. అమీన్పూర్ పరిధిలో వెలుస్తున్న అక్రమ కట్టడాలకు అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారు అనే కోణంలో ప్రధానంగా దర్యాప్తు సాగినట్టు తెలుస్తోంది. అమీన్పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ రాత్రికి రాత్రే బదిలీ కావడం.. కొత్త డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఇంకా ఛార్జ్ తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో విజిలెన్స్ తనిఖీలపై అమీన్పూర్లో ఉత్కంఠ నెలకొంది. ఈ తనిఖీల పూర్తి నివేదికను విజిలెన్స్ అధికారులు త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనున్నారు.



# వేసవిలో మట్టి మ్యాజిక్



ఎండాకాలం వచ్చిందంటే చల్లని నీళ్ల కోసం అందరూ ఆరాటపడుతారు. ఎండలో గొంతు ఎండిపోతే ఒక గ్లాస్ కూల్ వాటర్ తాగితే ప్రాణం లేచి వస్తుంది. చాలామంది ఫ్రిజ్‌లో బాటిల్స్ పెట్టి నీళ్లు చల్లగా తాగుతారు. కానీ అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. వీటికి బదులుగా మట్టి కుండలు బెస్ట్ ఆప్షన్.మన పూర్వ కాలం నుంచి వస్తున్న సాంప్రదాయాలలో రాగి, ఇత్తడి పాత్రలను వంశ పారంపర్యంగా వాడుతూ రావడం. అయితే ఈ మధ్య కాలంలో ఆరోగ్యం మీద కలిగిన శ్రద్ధ కారణంగా మళ్ళీ అప్పటి సాంప్రదాయాలు వెలుగులోనికి వస్తున్నాయి. అయితే అందులో భాగంగా రాగి సీసాల్లో లేదా మట్టి కుండల్లో నిల్వ ఉంచిన నీటిని తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చెబుతున్నారు.



వేసవిలో మట్టి కుండలోని నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఇక వేసవిలో చాలా మంది డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. కాగా, మట్టి కుండలోని నీరు ఆ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా ఎండ తాపానికి చర్మం జిడ్డుగా, మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలోని నీరు తాగడం వలన వాటి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కుండలో నీరు సహజంగానే చల్లగా ఉండటమే కాకుండా రుచిగా ఉంటాయి. వేసవిలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. అయితే కుండ నీరు తాగడం వలన వాటి నుంచి విముక్తి పొందవచ్చును. అలాగే శ్వాస కోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

ఈ కుండలు బాష్పీభవన సూత్రంపై పనిచేస్తాయి. మట్టి కుండ పోరస్‌గా ఉన్నందున, అది నీటిని క్రమంగా చల్లబరుస్తుంది. ఇది మరే ఇతర కంటైనర్‌లో లేని నాణ్యతను కలిగి ఉంటాయి. కుండనీరు మాత్రం వేసవిలో సరైన త్రాగునీటిని అందిస్తుంది. దాని సంపూర్ణ శీతలీకరణ ప్రభావంతో, ఇది గొంతుపై సున్నితంగా పనిచేస్తుంది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారికి కూడా సులభంగా ఉపశమనాన్ని అందిస్తుంది. వడదెబ్బ అనేది

నీటిలో విటమిన్లు, ఖనిజాలు శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి. శరీరానికి సున్నితమైన శీతలీకరణ ప్రభావాన్ని కూడా అందిస్తాయి.

అయితే..ఈ మట్టి కుండలో కూడా రెండు రకాలు ఉన్నాయి. ఎరుపు, నలుపు రంగుల్లో మట్టి కుండలు అందుబాటులో ఉన్నాయి. చాలామంది ప్రజలు ఎర్ర మట్టి కుండను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది టెర్రకోట బంకమట్టితో తయారు



నీటిని ఎక్కువ సేపు చల్లగా ఉంచుతుంది. దీనిని కార్బొనైజ్డ్ క్లే పాట్ అని కూడా అంటారు. నల్ల కుండ ఉపరితలంపై ఆల్గే, బ్యాక్టీరియా త్వరగా పెరగవు. కాబట్టి నీరు ఎక్కువ సమయం పాటు తాజాగా ఉంటుంది. త్వరగా చల్లటి నీరు అవసరమైతే ఎర్రమట్టితో చేసిన కుండ ఉత్తమం. కానీ నీటిని ఎక్కువ సేపు చల్లగా



# గాల్లో ఎగిరే చేపల గురించి విన్నారా..?

**ఈ ప్రపంచం ఒక అద్భుతాల గని. ప్రకృతి అంతులేని వింతలు.. విశేషాలకు నెలవు. మనకు తెలియని ఎన్నో వింతలు విశేషాలు ఈ భూమండలంపై దాగి ఉన్నాయి. అందులో ఒక్కటే ఇప్పుడు చెప్పబోయేది. చేపలు నీటిలో జీవించే జలచర జీవులని మనకి తెలుసు. అందుకే ఎవరైనా వచ్చి చేపలు గాల్లో ఎగురుతున్నాయని చెబితే అస్సలు నమ్మం. కానీ, ఎగిరే చేపలు కూడా ఉన్నాయి. అదే వాటి ప్రత్యేకత. వీటిని ఫ్లైయింగ్ ఫిష్ అంటారు.**

వీటికి ఫ్లైయింగ్ ఫిష్, ఫ్లైయింగ్ కాడ్, కొల్లోక్వియల్లి అని రకరకాల పేర్లు ఉన్నాయి. ఇవి సముద్రాల్లో పెరుగుతాయి. వీటిలో దాదాపు 64 రకాల జాతులున్నాయి. సాధారణంగా చేపలకు నీటిలో ఈదడానికి వీలుగా పలుచని రెక్కలులాంటివి ఉంటాయి. ఈ చేపలకు మాత్రం విసనకర్ర లాంటి పెద్ద రెక్కలు ఉంటాయి. తమకు ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ఇవి ఒక్కసారిగా నీళ్లల్లోంచి పైకి ఎగురుతాయి. ఆ సమయంలో వాటి రెక్కలను పక్షుల రెక్కల లాగా విచ్చుకునేలా చేస్తాయి. కానీ, పక్షుల లాగా రెక్కలను పైకీ, కిందకి ఆడించలేవు. ఒక్కసారి దూసుకెళ్లినప్పుడు గాల్లో ఎంత దూరం వెళ్లగలవో అంత దూరం వెళ్లి.. తర్వాత తిరిగి నీటిలోకి జారుకుంటాయి.

ఈ చేపల్ని చూడాలంటే దక్షిణ అమెరికా పక్కన ఉండే కరీబియన్ దీవుల్లోని బార్బడోస్‌లో ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే ఆ దేశాన్ని ఎగిరే చేపల భూమి అని పిలుస్తారు. అంతేకాదు ఆ దేశ జాతీయ చిహ్నాల్లో ఈ చేప కూడా ఒకటి. ఈ చేపలు పురాతనమైనవి కూడా. వీటిలో అతి ప్రాచీన చేప శిలాజం 24 కోట్ల సంవత్సరాల కిందటిదిగా గుర్తించారు. అప్పట్లో ఫ్లైయింగ్ ఫిష్ లకూ ఇప్పుడు మనం చూసే ఫ్లైయింగ్ ఫిష్ లకూ ఆకారంలో చాలా మార్పులొచ్చాయని శాస్త్రవేత్తలు తెలిపారు.



మరి ఈ చేపలను తినరా అనే డౌట్ అందరికీ రావొచ్చు. ఈ ఫ్లైయింగ్ ఫిష్‌ను కూడా తినొచ్చు. కానీ వీటిని పట్టుకున్న వెంటనే వండుకొని తినేయ్యాలట.. లైట్ల సాయంతో వీటిని పట్టుకోవడం సులువట. ఇవి ఉష్ణమండల, సమశీతోష్ణ సముద్ర జాతులకు చెందిన చేపలు. అట్లాంటిక్, పసిఫిక్ సముద్ర తీరాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఇటీవల వీటి గమనం బంగాళాఖాతంలోనూ కనిపిస్తోంది. భారత్, బంగ్లాదేశ్, జపాన్, వియత్నాం, ఇండోనేషియా, తైవాన్, చైనా, వెనిజులా, బార్బడోస్ జలాలో ఎగిరే చేపలు ఉన్నాయి.





# 'పెద్ది' నుంచి మృణాల్ ఔట్.. మిస్ ఇండియా బ్యూటీకి బంపర్ ఆఫర్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా, కాంబోలో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ మాస్ అండ్ ఎమోషనల్ డ్రామా గురించి తాజాగా ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతోంది. అదే ఈ సినిమాలో ఉండబోయే స్పెషల్ ఐటెం సాంగ్ గురించి పలు పోస్టులు హల్ చల్ చేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ఈ పాటలో 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ మెరుస్తుందని వార్తలు వచ్చాయి. దీంతో రామ్ చరణ్ సరసన స్టెప్పులు వేసేది మృణాల్ అని అంతా భావించారు. కానీ, చివరి నిమిషంలో ఈ భామ తప్పకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. మృణాల్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పకోగా.. ఆమె ప్లేస్‌లోకి టాలీవుడ్ యంగ్ అండ్ హాట్ సెన్సేషన్ మానస శర్మ ఎంట్రీ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి.ఈ అమ్మడుని మేకర్స్ సంప్రదించగా.. మానస కూడా గ్రీన్ సిగ్న ఇచ్చినట్లు సమాచారం. ఇక 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో యూత్‌కు దగ్గరైన ఈ మిస్ ఇండియా బ్యూటీకి, రెండో చిత్రానికే గ్లోబల్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకునే గోల్డెన్ ఛాన్స్ దక్కింది. ఈ సాంగ్ కోసం బుచ్చిబాబు అదిరిపోయే స్టెప్పులు ప్లాన్ చేశారని, మానస తన గ్లామర్‌తో ఈ పాటకు సరికొత్త ఊపు తీసుకురాబోతుందని సమాచారం.

నెటిజన్లు సైతం మానసకు ఇది మామూలు ఆఫర్ కాదు.. బంపర్ ఆఫర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు మాత్రం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీపై కూడా ఒక అప్‌డేట్ వినిపిస్తోంది. ముందుగా ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తామని ప్రకటించినప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా తగ్గకూడదని భావిస్తున్న చిత్ర యూనిట్.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం మరికొంత సమయం తీసుకోనుందట. దీనివల్ల సినిమా జూన్ చివరి వారంలో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి స్టార్ యాక్టర్స్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక రామ్ చరణ్ మాస్ మేకోవర్, మానస శర్మ స్పెషల్ సాంగ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలవనున్నట్లు టాక్.

# 'డెకాయిట్' విడుదల కాకముందే మరో క్రేజీ ప్రాజెక్ట్ లైన్‌లో పెట్టిన అడివి శేష్..

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. ఆయన నటించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'డెకాయిట్' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల తర్వాత ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే, ఈ సినిమా థియేటర్లలోకి రాకముందే అడివి శేష్ తన తదుపరి చిత్రం గురించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం.. శేష్ ఒక యంగ్ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్' చిత్రంతో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి మార్తాండ్, అడివి శేష్‌ను కలిసి ఒక ఇంట్రెస్టింగ్ లైన్ వినిపించినట్లు సమాచారం. స్క్రిప్ట్ విన్న శేష్, సాయి మార్తాండ్ చెప్పిన పాయింట్‌కు ఫిదా అయిపోయి వెంటనే నటించేందుకు ఒప్పుకున్నారట.అడివి శేష్ సాధారణంగా తన సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు, స్క్రిప్ట్ పక్కాగా ఉంటేనే ఓకే చెప్తారు. అలాంటిది సాయి మార్తాండ్‌కు అవకాశం ఇచ్చారంటే ఆ కథలో ఏదో స్పెషల్ ఉండే ఉంటుందని నెటిజన్లు చర్చించుకుంటున్నాయి. అడివి శేష్ అంటేనే సస్పెన్స్, థ్రిల్లర్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్. కానీ, సాయి మార్తాండ్ తెరకెక్కించబోయే ఈ చిత్రం ఒక ప్యూర్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. సాయి మార్తాండ్ తన మొదటి మూవీ 'లిటిల్ హార్ట్స్' ను కూడా ప్రేమకథగానే తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఇక ఇప్పుడు రెండో ప్రాజెక్ట్ అడివి శేష్‌తో మరో వైవిధ్యమైన ప్రేమకథను ప్లాన్ చేస్తున్నారట. శేష్ గతంలో క్షణం, గూఢచారి, మేజర్ వంటి సినిమాలతో మెప్పించారు, ఇప్పుడు మళ్ళీ రొమాంటిక్ జోనర్‌లోకి వెళ్తుండటం ఫ్యాన్స్‌లో ఆసక్తిని కలిగిస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# రణ్‌వీర్ నా లక్కీ ఛార్మ్..

లీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ తన లక్కీ ఛార్మ్ అని మృణాల్ ఠాకూర్ అన్నారు. ఆయన వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. తన కెరీర్ ప్రారంభ రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఆమె నటించిన 'డెకాయిట్' విడుదల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో రణ్‌వీర్ గురించి ఆమె మాట్లాడారు. ''ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం రణ్‌వీర్ సింగ్. ఆయన నా లక్కీ ఛార్మ్. ఒక్క మాటలో చెప్పాలంటే నేను ఈ పరిశ్రమలో కొనసాగడానికి కూడా ఆయనే కారణం. మోడల్‌గా ఉన్న రోజుల్లో ఆయనతో కలిసి యాడ్‌లో నటించా. ఆ యాడ్ టీవీలో రావడం మొదలైన తర్వాతే సినీ దర్శకులు నన్ను మనించి అవకాశాలు ఇచ్చారు. అందుకే నా కెరీర్ క్రెడిట్ ఆయనకే ఇస్తాను. రణ్‌వీర్ చాలా మంచి వ్యక్తి. ఎన్నోసార్లు సాయం చేశారు'' అని మృణాల్ చెప్పారు.ఇటీవల వచ్చిన 'ధురంధర్ 2'పై ఆమె ప్రశంసలు కురిపించారు. ''నేను ఆ సినిమా చూస్తున్నప్పుడు రణ్‌వీర్ సింగ్‌ను చూడలేదు. హమ్జా అనే పాత్రను మాత్రమే చూశాను. ఎందుకంటే ఆయన తన క్యారెక్టర్‌లో అంతగా ఒదిగిపోయారు. పాత్ర కోసం చాలా కష్టపడతారు. ఆయన విషయంలో నేనెంతో గర్వపడుతున్నాను. ఆయన చేసే ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. రణ్‌వీర్ ఏదైనా చేయగలరు''



# ప్రాణాలు పణంగా పెట్టి చేసినా కష్టాన్ని గుర్తించలేదు..

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన , ఎమోషనల్ క్షణాల గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. ఆయన నటించిన 'బైకర్' సినిమా ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, తన గత చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. శర్వానంద్ మాట్లాడుతూ.. 'జాను' మూవీ షూటింగ్ సమయంలో తనకు జరిగిన ఘోర ప్రమాదం గురించి తెలిపారు. "ఆ సినిమా కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో భారీ ప్రమాదం జరిగింది. నా భుజం ఎముక పూర్తిగా విరిగిపోయింది. అది ఎంత క్లిష్టమైన సర్జరీ అంటే, కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. కానీ ఆ సమయంలో ఆ ప్రమాదం గురించి పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు" అని శర్వానంద్ ఎమోషనల్ అయ్యారు.

ఒక నటుడిగా సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసాలు చేసినప్పుడు, కనీసం సానుభూతి లేదా గుర్తింపు లభించకపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన అన్నారు. "ప్రాణాలకు తెగించి చేసిన సాహసానికి విలువ లేనప్పుడు, నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా? అని నాకు అనిపించింది. నా కష్టానికి గుర్తింపు లేదా అని చాలా బాధపడ్డాను" అంటూ తన మనసులోని ఆవేదనను బయటపెట్టారు. సాధారణంగా పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో పెద్ద రచ్చ జరుగుతుంది. కానీ తాను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించకపోవడం తనను మానసికంగా కుంగదీసిందని శర్వానంద్ తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈ విషయంపై తెలుసుకున్న అభిమానులు శర్వానంద్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. కష్టానికి తగ్గ ఫలితం ఇకపై దక్కుతుంది అన్న అధైర్య పడకని అంటున్నారు.



# పుకార్లను కొట్టిపారేసిన మేకర్స్.. 'డ్రాగన్' షూటింగ్‌పై అఫీషియల్ ప్రకటన

యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' . ఈ సినిమా గురించి రెండు రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ లుక్ విషయంలో మార్పులు చేస్తున్నారని అందుకే షూటింగ్ షెడ్యూల్స్ క్యాన్సిల్ అయ్యాయని వస్తున్న వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేశాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ చిత్ర యూనిట్ అధికారికంగా స్పందించింది.


ఎన్టీఆర్‌నీల్ సినిమా షెడ్యూల్స్ రద్దయ్యాయనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని మేకర్స్ స్పష్టం చేస్తూ "సినిమా అనుకున్న ప్లాన్ ప్రకారమే సాగుతోంది. కేవలం ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుని మరో షెడ్యూల్ ప్రారంభించడానికి మధ్య ఉండే రొటీన్ ప్రిపరేషన్ గ్యాప్ మాత్రమే ఇది. ఎన్టీఆర్ లుక్ గురించి గానీ షూటింగ్ వాయిదా గురించి గానీ వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమే". అన్ అఫీషియల్ సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని అభిమానులు ఇలాంటి అనధికారిక వార్తలను నమ్మవద్దు. సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్‌ను అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా మాత్రమే తెలియజేస్తామని అప్పటివరకు వేచి ఉండాలని' అని టీమ్ వెల్లడించింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కేరళ కత్తి యుద్ధం కలరిపట్టు వంటి యుద్ధ విద్యలలో శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌లను పూర్తి చేసుకున్న చిత్ర బృందం తదుపరి షెడ్యూల్ కోసం భారీ సెట్టింగ్స్‌ను సిద్ధం చేస్తోంది. నీల్ మార్క్ ఎలివేషన్స్ మరియు తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఈ సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉండబోతోందని ఇండస్ట్రీ టాక్.





# 'ధురంధర్' దర్శకుడికి బాంబే హైకోర్టులో ఊరట

తనకథనుకాపీకొట్టిఆదిత్యధర్ 'ధురంధర్ 2'నితెరకెక్కించారంటూడైరెక్టర్‌సంతోశ్‌కుమార్‌చేసినఆరోపణలపైబాంబే హైకోర్టునుఆశ్రయించిన 'ధురంధర్'దర్శకుడుఆదిత్యధర్‌కు స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకూ ఆదిత్య గురించిఏంమాట్లాడకూడదంటూసంతోశ్‌కున్యాయస్థానం సూచించింది.ఇలాంటిపునరావృతంకాకూడదంటూమధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 16న జరగనుంది. తన కథను కాపీకొట్టి ఆదిత్యధర్ 'ధురంధర్ 2'ని తెరకెక్కించారంటూ సంతోశ్ కుమార్ ఆరోపించారు. 'స్క్రీన్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'లో తన స్క్రిప్టు రిజిస్టర్ అయి ఉందని, ఆదిత్యపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తనపై సంతోశ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, తన పరువుకు భంగం వాటిల్లేలా మాట్లాడుతున్నారంటూ ఆదిత్య ఇటీవల బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఉపశమనం లభించినట్లైంది. రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్య తెరకెక్కించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన 'ధురంధర్ 2' వసూళ్ల విషయంలో రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. మార్చి 19న విడుదలైన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.1,641+ కోట్ల కలెక్షన్లు రాబట్టింది.



# ప్రాణం పెట్టి పనిచేశాను..

దర్శకధీరుడు రాజమౌళి సినిమా అంటేనే నటీనటులకు ఒక అగ్నిపరీక్షలాంటిది. ప్రాణం పెట్టి పనిచేస్తే తప్ప జక్కన్నను మెప్పించడం సాధ్యం కాదు. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నారు. రాజమౌళి మహేష్ బాబు కాంబోలో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' కోసం పృథ్వీరాజ్ తన రక్తాన్ని, చెమటను ధారపోశారు. తాజాగా ఈ సినిమాలోని తన షెడ్యూల్ పూర్తి చేసుకున్న పృథ్వీరాజ్, ఇన్నేళ్ల కఠినమైన డైట్‌కు బ్రేక్ ఇస్తూ అదిరిపోయే విందుతో వార్తల్లో నిలిచారు. ఈ క్రేజీ ప్రాజెక్టులో పృథ్వీరాజ్ రానా కుంభ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అయితే ఈ పాత్ర కోసం డైట్ ఫాలో అవుతున్న ఆయన, షూటింగ్ పూర్తయ్యాక తన ఆకలిని తీర్చుకున్నారు. "ఈ షెడ్యూల్ కోసం నేను ప్రాణం పెట్టి పనిచేశాను.

నా కష్టానికి ప్రతిఫలంగా ఈ 'చీట్ మీల్' దక్కింది. థియేటర్స్‌లో కలుసుకుందాం" అంటూ ఒక అదిరిపోయే ఫోటోను షేర్ చేశారు. ఇందులో పచ్చిమిర్చి, వేయించిన జీడిపప్పుతో కూడిన ఘాటైన రొయ్యల వేపుడు, రైస్ ఉన్నాయి. ఈ స్పెషల్ మీల్ పంపిన నారాయణ గారికి పృథ్వీరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. మహేష్ బాబు రుద్రగా, ప్రియాంక చోప్రా మందాకినిగా నటిస్తున్న ఈ పాన్‌వరల్డ్ వండర్‌కు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ఏప్రిల్ 7, 2027న ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఇండియన్ సినిమా రికార్డులను తిరగరాయడం ఖాయమని మహేష్ అభిమానులు అంచనా వేస్తున్నారు.



## గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులు

# మానవతా దృక్పథంతో పని చేయండి

- మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు పెద్దపీట వేయాలి
- గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వం సంకల్పం
- ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయండి
- గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులకు దిశ నిర్దేశం చేసిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం పేద గిరిజనులు నివసించే ప్రతి ప్రాంతానికి చేరుకునే త్రోవ (రోడ్డు), నివసించేందుకు గూడు (ఇల్లు), అడవుల్లో చీకట్లు తొలగించే విద్యుత్ సౌకర్యం( కరెంటు), తాగునీటి కోసం బోర్లు వంటి ప్రాథమిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు.

ఈ మౌలిక సదుపాయాలే గిరిజనుల జీవన ప్రమాణాల పెరుగుదలకు పునాది అని పేర్కొన్నారు.

బుధవారం సచివాలయంలో గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు, అటవీ శాఖ అధికారులు, గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు.

గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ, అమలు దశలో ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలంటే శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, కేటాయించిన నిధులు లక్ష్యానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. నిధులు ఉన్నా పనులు జరగకపోవడం సహించబోమని హెచ్చరించారు.

అటవీ భూములు, పోడు సాగు, ఫారెస్ట్ రైట్స్ చట్టం కింద హక్కుల పత్రాల జారీ విషయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారు. అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అటవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనలు వారికి కేవలం వ్యవసాయం ఒక్కటే ఆధారం కాబట్టి అటవీ చట్టం అనుసరించి వారికి ఎక్కడ వీలు అయితే అక్కడ వారికి వ్యవసాయం చేసుకునేలా సాగు భూమిని అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అటవీశాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన యువతను ప్రభావితం చేస్తున్న కుల ధ్రువీకరణ సమస్యలపై మంత్రి ప్రత్యేక చొరవ చూపారు. హైకోర్టు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి ఎస్టీ సర్టిఫికెట్ వ్యవహారంలో శాశ్వత పరిష్కారం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ధ్రువీకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరళమైన విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

జిల్లాస్థాయిలో కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, అటవీ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక రవాణా సమస్యలు గిరిజనులకు అడ్డంకి కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైన చోట ప్రత్యేక అనుమతులు ఇచ్చి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అలాగే తాగునీటి సమస్య నివారణకు కొత్త బోర్లు త్రవ్వడం, పాత వనరులను పునరుద్ధరించడం చేపట్టాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయించారు. గిరిజన గ్రామాలను స్వయంగా సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటానని తెలిపారు.

ఈ నెలాఖరులోగా గిరిజన ప్రాంతాల్లో ముఖ్య సమస్యల పరిష్కారం దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని మంత్రి గడువు విధించారు. ఒక ప్రాంత సమస్యను రాష్ట్రవ్యాప్తంగా వర్తింపజేయకుండా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గిరిజన సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించినందుకు మంత్రిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సమావేశంలో సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచి ఘోష్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ , ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్ర నాయక్, డా. చిక్కుడు వంశీకృష్ణ, మురళి నాయక్, కోవ లక్ష్మి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, డిఎఫ్ఓలు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

సికింద్రబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో క్లాసిక్ గార్డెన్స్ లో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలను బుధవారం రోజున హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. పట్టాలు అందుకున్న వారిలో మారేడుపల్లి లోని ఏసీఎస్ నగర్ ,ఓల్డ్ మారేడుపల్లి, సాయి చరణ్ కాలని, కట్టమైసమ్మ సికింద్రాబాద్ లలోని ఈరోజు 155 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ ,మాజీ కార్పొరేటర్ దీపిక,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం లో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేయడం జరుగుతుంది..

ఈరోజు 155 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు అందించడం జరుగుతుంది..

పట్టణ ప్రాంతాల్లో చాలా కాలంగా ఎదురు చూసిన వారికి అర్హత కలిగిన వారందరికి రేషన్ కార్డులు పంపిణీ చేశాం

**రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ..**

రేషన్ కార్డులు మాత్రమే కాకుండా... ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..

ఇటీవల శాసన సభలో సన్న బియ్యం పంపిణీ ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి గారితో సహా మంత్రులు ,ఎమ్మెల్యేలం అక్కడే తిన్నాం..

**200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..**

ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..ఇప్పటి వరకు 300 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు..

**16 సంవత్సరాలు పై బడిన ప్రతి మహిళా మహిళాసంఘంలో సభ్యులు కావాలి..**

మీరు వడ్డీలేని రుణాలు పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి మెప్మా అధికారులు ప్రత్యేక డ్రైవ్ తీసుకొని హైదరాబాద్ లో ప్రతి మహిళా మహిళా సంఘం లో సభ్యులుగా చేరేలా చర్యలు తీసుకోవాలి గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు బస్సు యజమానులు చేస్తూ 600 బస్సులు ఇచ్చాం.. హైదరాబాద్ లోని స్లమ్స్ డబుల్ బెడ్ రూం లుగా మార్చాలని ప్లాన్ చేస్తున్నాం.. కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే ఇల్లు కట్టించేలా చర్యలు తీసుకుంటాం..అందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి స్థలం ఇప్పించాలి.. ముందుగా స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం..స్థలం లేని వారికి ఒకే దగ్గర 56 అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేస్తున్నాం..ఇందుకు మూడు జిల్లాల కలెక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ముందుకు తీసుకుపోతున్నాం.. ఈరోజు ఇల్లు పొందిన వారికి శుభాకాంక్షలు. స్థలాలు ఉన్న వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పంపిణీ చేస్తాం.. కంటోన్మెంట్ స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుందాం.. ఇళ్లు లేని వారికి ఇల్లు నిర్మిస్తాం..

## ఏఐసీసీ చీఫ్ ఖర్గే పై దిస్పూర్, సిల్చార్‌లలో ఆర్ఎస్ఎస్ ఫిర్యాదు

గువహతి / సిల్చార్, అస్సాం ఏప్రిల్ 08, (వెలుతురు ):

దక్షిణ అస్సాంలో జరిగిన ఒక ఎన్నికల ర్యాలీలో వివాదాస్పద, రెచ్చగొట్టే , మతపరమైన సున్నితమైన వ్యాఖ్యలు చేశారంటూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఉత్తర అస్సాం , దక్షిణ అస్సాం ప్రాంతీయ విభాగాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి.

గువహతిలోని దిస్పూర్ పోలీస్ స్టేషన్‌లో , సిల్చార్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదులు దాఖలు చేశాయి. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, శ్రీభూమి జిల్లాలోని కరీంగంజ్ సౌత్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నీలం బజార్ వద్ద జరిగిన ఎన్నికల ప్రచార సభలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ , భారతీయ జనతా పార్టీ (బిజెపి) సిద్ధాంతాలను "విషసర్పం"తో పోలుస్తూ, వాటిని అంతమొందించాలని ఆయన సూచించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు.

**ఫిర్యాదులోని ప్రధానాంశాలు:**

ఖర్గే చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి:

"మీరు నమాజ్ చేస్తున్నప్పుడు మీ ముందు ఒక విషసర్పం కదులుతుంటే, మీరు ప్రార్థనను ఆపి ముందుగా ఆ విషసర్పాన్ని చంపడానికి పరిగెత్తాలి —— ఖురాన్ మీకు అదే బోధిస్తోంది. ఆర్ఎస్ఎస్ , బిజెపిలు ఆ విషసర్పం వంటివేనని నేను మీకు చెబుతున్నాను; ఒకవేళ మీరు ఆర్ఎస్ఎస్ , బిజెపి వంటి విషసర్పాన్ని అంతమొందించకపోతే, మీరు మనుగడ సాగించలేకపోవచ్చు."

ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, ఎన్నికల ప్రచారంలో మతపరమైన మనోభావాలను ప్రేరేపిస్తూ ఆర్ఎస్ఎస్, బిజెపి కార్యకర్తలు మద్దతుదారులపై హింసను, శత్రుత్వాన్ని , భయానక వాతావరణాన్ని సృష్టించే అవకాశం ఉందని ఆర్ఎస్ఎస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**చట్టపరమైన వాదనలు:**

ఈ ప్రకటన ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 83 ప్రకారం అక్రమ ఎన్నికల విధానం కిందికి వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విభిన్న రాజకీయ , సామాజిక వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడం , ప్రజలను నేరపూరితంగా భయపెట్టడం వంటి చర్యలకు ఈ వ్యాఖ్యలు పాల్పడినట్లు ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి సిద్ధాంతాలను "విషపూరితమైనవి" అని వర్ణించడం , వాటిని నిర్మూలించాలని పిలుపునివ్వడం, ఆ సంస్థల సభ్యులపై భౌతిక దాడులను ప్రోత్సహించినట్లుగా భావించవచ్చని ఫిర్యాదులో వాదించారు. ఈ వ్యాఖ్యలు హిందూ , ముస్లిం వర్గాల మధ్య మతపరమైన విభజనను సృష్టించే ప్రయత్నమని, దీనివల్ల అస్సాంలో శాంతిభద్రతలకు విఘాతం కలగడమే కాకుండా ఎన్నికల వాతావరణం దెబ్బతినే అవకాశం ఉందని ఎఫ్ఐఆర్ (FIR) లో పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే ఇవి మతపరమైన ఉద్రిక్తతలకు లేదా ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య చర్చలు రాజ్యాంగబద్ధమైన , చట్టపరమైన పరిమితులకు లోబడి ఉండాలని, సామాజిక ఐక్యతను లేదా ప్రజా శాంతిని ప్రమాదంలో నెట్టే భాషను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకూడదని ఆర్ఎస్ఎస్ నొక్కి చెప్పింది. ప్రాంత కార్యవాహ ఖగెన్ సైకియా, ఆరెస్సెస్ ఉత్తర అస్సాం ప్రాంతం దిస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రాంత సంఘచాలక్ జ్యోత్స్నమోయ్ చక్రవర్తి, ఆరెస్సెస్ దక్షిణ అస్సాం ప్రాంతం సిల్చార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రేవంత్ రెడ్డి గల్లా పట్టైనా బీసీలకు

# 42% శాతం రిజర్వేషన్ తీసుకొస్తా

- బీసీ కాంట్రాక్టర్ల జోలికొస్తే దాడులు చేయడానికి కూడా వెనకాడబోము...
- ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి గోరి కట్టేది బీసీ కాంట్రాక్టర్లే...
- రెడ్డి, వెలమ కాంట్రాక్టర్లు తీన్మార్ మల్లన్న నుండి తప్పించుకోలేరు
- హైదరాబాద్, ఇందిరాపార్క్ – బీసీ కాంట్రాక్టర్ల న్యాయ పోరాటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతు తెలుపుతూ ధర్నా
- కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 08:

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని, బీసీ కాంట్రాక్టర్లపై జరుగుతున్న అన్యాయంపై తీవ్ర స్థాయిలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు

మల్లన్న మాట్లాడుతూ——బీసీలకు 42% కాంట్రాక్టులు ఇవ్వడం న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ కాంట్రాక్టర్లకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విస్మరించిందని ఆరోపించారు. “బీసీలకు కాంట్రాక్టులు ఇవ్వకుండా ఏ కోర్టు అడ్డుకుంటుంది?” అని ప్రశ్నిస్తూ, చట్టం అడ్డంకి కాదని, ప్రభుత్వ కావాలనే బీసీలను,బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని విమర్శించారు.

“ఇంకా నాలుగు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడో ఏడాది పూర్తవుతోంది... కానీ బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రధాన కాంట్రాక్టులు రెడ్డి,వెలమ వర్గాలకే కేంద్రీకృతమవుతున్నాయని, ముఖ్యంగా రెడ్డి వర్గానికి చెందిన కాంట్రాక్టర్లకే ఎక్కువగా పనులు అప్పగిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే, తెలంగాణలోని కాంట్రాక్టులను ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లకు అప్పగించడం అన్యాయమని పేర్కొన్నారు. “ఎక్కడి వాళ్లు వచ్చి ఇక్కడ టెండర్లు వేస్తున్నారు? తెలంగాణ బీసీలకు అవకాశాలు ఇవ్వకపోవడం దుర్మార్గం” అని మండిపడ్డారు.

బీసీ కాంట్రాక్టర్లను కావాలనే పక్కన పెట్టి, వారికి పనులు ఇవ్వకుండా, చేసిన పనులకు బిల్లులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మల్లన్న గారు తీవ్రంగా విమర్శించారు. “ఈ ప్రభుత్వం బీసీ కాంట్రాక్టర్లను గోస పెడుతోంది” అని అన్నారు.

**ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తూ——“**

ఈ ప్రభుత్వానికి గోరి కట్టేది బీసీ కాంట్రాక్టర్లే” అని, ఎన్ని ఏళ్ల పాటు బీసీలను బీసీ కాంట్రాక్టర్లను ఇంద్ర పార్క్ లో ధర్నాలో కూర్చోబెట్టారు... “రేపటి బీసీ ప్రభుత్వంలో రెడ్డి, వెలమ కాంట్రాక్టర్లను ధర్నాలో కూర్చోబెడతాం... “ఇందిరా పార్క్ వేదికగా చెబుతున్నా... ఇక మీకు శంకరగిరి మాన్యాలే” అని తీన్మార్ మల్లన్న హెచ్చరించారు.“కేసీఆర్‌ను గద్దె దించడానికి నాకు 10 సంవత్సరాలు పట్టింది... కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి 10 నెలలు కూడా పట్టదు” అంటూ వ్యంగ్యంగా అన్నారు. “ఇది పాత తెలంగాణ కాదు... ఇప్పుడు ఎదురు తిరిగి తన్ని తరిమికొట్టే తెలంగాణ” బీసీలంతా ఒక్కటయ్యారు అని స్పష్టం చేశారు. అమరవీరుల ద్వీపం నిర్మాణం వంటి కీలక పనులు కూడా ఆంధ్ర కాంట్రాక్టర్లకే అప్పగించారని ఆరోపిస్తూ, స్థానిక బీసీలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ కాంట్రాక్టర్లకు ధైర్యం ఇస్తూ—— “ఇక భయపడాల్సిన పని లేదు... బీసీలకు ధైర్యం వచ్చింది... ఇక యుద్ధమే” రెడ్లు వెలమలతో మనకు సోపతి వద్దు అని పిలుపునిచ్చారు. “హమారా హిస్సా, హమారా ఇజ్జత్, హమారా హుకూమత్” అనే నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తూ——“రేవంత్ రెడ్డి గల్లా పట్టి అయినా 42% రిజర్వేషన్ సాధిస్తా... ఇది మల్లన్న శపథం” అని ప్రకటించారు. గద్దర్ చెప్పినట్లుగా గుద్దిగుంజుకుందామని, ఇక అడుక్కునేది లేదని పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ కాంట్రాక్టర్ల పక్షాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేస్తూ, “మా జోలికొస్తే దాడులకు కూడా వెనకాడం” అని హెచ్చరించారు. “బీసీ కాంట్రాక్టర్లను ఎవరైనా ఇబ్బంది పెడితే... అవసరమైతే దాడులకు కూడా దిగుతాం” అని తీవ్రంగా హెచ్చరించారు. “తీన్మార్ మల్లన్న నుండి ఎవ్వరూ తప్పించుకోలేరు... ఇక నుండి అన్యాయం చేసే రెడ్డి,వెలమ కాంట్రాక్టర్ల భరతం పడతాం” అని అన్నారు. బీసీ ప్రజా ప్రతినిధులకు కూడా హెచ్చరిక జారీ చేస్తూ——“మీరు ఎమ్మెల్యేలు,ఎంపీలు,మంత్రులుగా కూర్చొని మౌనం పాటిస్తే... ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తారు” అని ఇవే మీకు చివరి ఎన్నికలు అవుతాయని పేర్కొన్నారు. మొత్తంగా, బీసీ కాంట్రాక్టర్ల హక్కుల కోసం ఈ పోరాటం చివరి వరకు కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి 42% కాంట్రాక్టుల అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మల్లన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులతో పాటు కార్యకర్తలు మరియు బీసీ వర్గాల మేధావులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు